

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 279 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 05, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# విద్యను వ్యాపించచేయాలి










**డాక్టర్ బరిగెల శివ**

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

విద్యా విస్తరణ కోసం పాటుపడలేని ప్రభుత్వాలు

ప్రభుత్వ విద్యను బలోపేతం చేయండి

విద్యాదానం సర్వదానాల కన్నా పెద్దది.....గొప్పది

నేటి విద్యా వ్యవస్థలలో అవినీతి దోపిడే ఎక్కువగా సాగుతుంది

నిర్వీర్య దిశకు చేరువలో ప్రభుత్వ విద్యావ్యవస్థలు

మూతబడుతున్న ప్రభుత్వ పాఠశాలలు

పేద విద్యార్థుల చదువులకు పైసలు చెల్లించలేని ప్రభుత్వాలు

ఎవరి స్వార్థం వారిదే విద్యా వ్యాపారానికి హద్దులేవి

కార్పొరేట్ కళాశాలకు, విశ్వవిద్యాలయాలకు వెన్ను దండగ నిలుస్తున్న ప్రభుత్వాలు

మంత్రులకు నాయకులకు పట్టింపు లేకుండా పోతున్న విద్యా సమస్యలు

డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్(జై భీమ్ డెస్క్)**

విద్యా హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను అణిచివేస్తున్నాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా పరిగణించారు.దేశం నలుమూలల ప్రభుత్వ హక్కులు సమూలంగా నిర్వీర్య దశగా సాగుతున్నాయన్నారు.కేంద్ర ప్రభుత్వం కఠినతరమైన విద్యా హక్కులను తీసుకువచ్చి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల్లోని రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు మాత్రమే అనువదింపజేస్తూ కేంద్ర పరిధిలో ఉన్న విశ్వవిద్యాలయాలకు కేంద్రానికి ఇష్టానుసారమైన విద్యను కొనసాగిస్తుందన్నార న్నారు.కొన్ని విశ్వవిద్యాలయాలలో ప్రైవేట్ తరహా విద్య మార్మోగిపోతుండగా కార్పొరేట్ విద్యా సంస్థలు కార్పొరేట్ విశ్వవిద్యాలయాలు విద్యా దోపిడీకి పాల్పడుతూ సామాన్యులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నారన్నారు. సాధరణ ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో బెస్ట్ టీచర్ అవార్డు పొందుకుంటున్న అధ్యాపక సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వాలను మెప్పించి అవార్డులు పొందుకుంటుండగా ప్రైవేటు విశ్వవిద్యాలయాలలో విద్యా దోపిడీ మినహా మరేమీ లేదన్నారు.నూతన చట్టాలతో పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉపయోగమేలేదని కేవలం ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు మాత్రమే ఉపయోగపడుతుందన్నారు.దేశ స్థాయిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా హక్కుల పరిరక్షణకు కేటాయిస్తున్న నిధులు కేవలం 6 శాతమే ఇస్తుండగా బలోపేతం అయ్యేది ఎలా అన్నారు.ఉన్నతమైన భావాలు కలిగిన అధికారులు ప్రభుత్వ విద్యకు బాసటగా నిలుస్తూ ఉన్నత స్థాయిలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి తీవ్రంగా కృషి చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు కేటాయిస్తున్న అరకొర నిధులతో విద్యా వ్యవస్థలు అభివృద్ధికి నోచుకోకుండా ఉండిపోతున్నాయన్నారు.దేశవ్యాప్తంగా ప్రాథమిక విద్యలో లక్షకు పైన ప్రభుత్వ పాఠశాలలో 11 సంవత్సరాల కాలంలో మూసి వేయబడిన విధానం ప్రభుత్వ ప్రాథమిక విద్య బలోపేతానికి నోచుకోలేకపోతుందన్నారు.ప్రాథమిక విద్య

- మిగతా 2లో..



## కామారెడ్డి జిల్లాలో సిఎం రేవంత్ పర్యటన

వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన

వరద నష్టాలపై స్థానికులతో చర్చ

బ్రిడ్జిల నిర్మాణంపై నివేదికలు తయారుకు ఆదేశం

**కామారెడ్డి,సెప్టెంబరు4(జై భీమ్ న్యూస్):**

వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద ఈ ఏడాది వచ్చిందని.. తమ ప్రభుత్వం బాధితులను కచ్చితంగా ఆదుకుంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా కల్పించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ బాధితులకు అండగా నిలిచి ఆస్తి, ప్రాణ నష్టం జరుగ కుండా చూశారని చెప్పుకొచ్చారు. కష్టం వచ్చినప్పుడు అండగా ఉండే వారే నాయకులని తెలిపారు. బాధితులకు అండగా ఉండి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- మిగతా 3లో..

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండాలి

కామారెడ్డి వరదల్లో అధికారుల కృషి ప్రశంసనీయం


నష్టానికి సంబంధించి నివేదికలు సిద్ధంచేయాలి

కేంద్రం నుంచి సాయం అందేలా చూడాలి

యూరియా కోసం పడిగాపులు పడకుండా చూడండి

కామారెడ్డిలో అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

2




## ఖైరతాబాద్ మహాగణపతి వద్ద భక్తజనసంద్రం

భారీగా తరలివచ్చిన భక్తజనం

2



## కుటుంబ కలహాలతో వ్యక్తి దారుణం



2

### ముగ్గురు పిల్లలను చంపి ఆత్మహత్య

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘోరం జరిగింది. తన ముగ్గురు పిల్లలపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కిరాతక తండ్రి.. ఆపై తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

- నాగర్‌కర్నూల్, జై భీమ్ న్యూస్

## వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

తక్షన సాయం అందించి రాష్ట్రాన్ని ఆదుకోండి

దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం వాటిల్లింది

కేంద్రహోంమంత్రి అమిత్ షా,నిర్మలా సీతారామన్‌లకు వినతి

తక్షణ సాయం అందించాలని కోరిన మంత్రులు భట్టి, తుమ్మల

3



# విద్యను వ్యాపింపజేయాలి

మొదటి పేజీ తరువాయి

జూనియర్ విద్య డిగ్రీ విద్య ఉన్నత విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వాలు తగినన్ని నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ విద్యా సంస్థల బలవపేతానికి రాయితీలను ఎక్కువగా కేటాయించడం వల్ల ప్రభుత్వ విద్యా పురోగతి వైపు పరుగులు పెట్టగలదన్నారు.ప్రధానంగా అన్ని ప్రభుత్వ విద్యా వ్యవస్థలను బలోపేతం చేయడానికి అభివృద్ధి పరచడానికి కావలసినన్ని గ్రాండ్లు పెంచుతూ ప్రభుత్వాలు ఆర్థికంగా చేయూతనివ్వాలన్నారు. ప్రభుత్వాలు విద్యావ్యాప్తి కొరకు కేటాయిస్తున్న 6 శాతం నిధులను తప్పకుండా పెంచాలన్నారు. విశ్వవిద్యాలయాలకు మౌలిక సదుపాయాలను ఉన్న పాటుగా అభివృద్ధి పరచాలన్నారు.ప్రస్తుతం కొనసాగుతున్న కేంద్ర రాష్ట్ర పరిధిలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోలేక విలవిలలాడుతున్నాయన్నారు.సెలెక్టెడ్ టీచర్స్ ఉన్నప్పటికీ ప్రభుత్వాలని నిర్లక్ష్యం వల్ల వాటిని మూసివేసే పరిస్థితులు దాపిరించాయన్నారు. అన్నింటికన్నా మించి తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడమే అన్ని అనర్థాలకు కారణాలుగా కనిపిస్తున్నాయన్నారు.విద్యారంగ అంశాలను,విద్యారంగ సమస్యలను చెప్పుకోవడానికి విద్యాశాఖ మంత్రి ఉంటే బాగుంటుందని తెలంగాణ మేధావులు అభిప్రాయపడుతున్నారన్నారువిద్యారంగ సమస్యలను వేటినైనా పరిష్కారమార్గం కొరకు అధికారులు గాని మేధావులుగాని విద్యార్థులు గాని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి సాహసం చేయలేకపోతున్నారన్నారు విద్యాశాఖ మంత్రిగా ముఖ్యమంత్రి ఉండేసరికి సమస్యలు పరిష్కరించడానికి వీలుకాని పరిస్థితుల్లో రాష్ట్ర విద్యా వ్యవస్థ విలవిలలాడుతుందన్నారు.దీని మూలంగా సాక్షాత్తు ఇతర మంత్రులు శాసనసభ్యులు కూడా విద్యా సంబంధమైన అంశాలను ఎవరైనా వాళ్ల దృష్టికి తీసుకువచ్చిన కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి కింద విద్యాశాఖ ఉండడం మూలంగా సమస్యల పరిష్కారానికి ఎక్కువగా మక్కువ చూపలేకపోతున్నారన్నారు.స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్ సకాలంలో ఇవ్వకపోవడం మూలంగా ఉన్నత విద్యను అభ్యసించడానికి విద్యార్థులకు ఆస్కారం లేకుండా పోతుందన్నారు.తదుపరి విద్యను కొనసాగించాల్సిన విద్యార్థులు ఎక్కువ శాతంగా డ్రాప్ అవుట్ కాబడుతూ చదువుకోవడానికి డబ్బులు చెల్లించలేక ఫీజులు చెల్లించలేక నిరాసక్తితో విద్యను మానేస్తున్నారన్నారు.పార్టీ మైలేజ్ పెంచడానికి రాజకీయ నాయకులు రాజకీయ అధిపతులు జలకాలాటలు ఆడుతున్నారే తప్ప విద్య వ్యాప్తి కొరకు పాటుపడుతున్నట్లు దాఖలాలు కనుచూపుమేరలో కూడా కనిపించడం లేదన్నారు.ఒకవైపు నూతన విద్యా చట్టాలు విద్యాసంస్కరణలు ఇదే విద్యార్థుల పాలిట శాపంగా మారుతూ ఉన్నత విద్యాసంస్థలకు అధిక నిధులను దోచిపెట్టే విధంగా ఉంటున్నాయని దేశంలోని పేద విద్యార్థులు గగ్గోలు పెట్టి మొత్తుకుంటున్నారన్నారు.రాష్ట్రాల పరిధిలో కొనసాగుతున్న విద్యావ్యవస్థలపై కేంద్రం సొంత నిర్ణయాలను ప్రయోగిస్తూ విద్యావ్యవస్థ పై విషపు చుక్కలాంటి హక్కులను రుద్ధి అధిపత్యం కొరకు విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తుందన్నారు.రాష్ట్ర పరిధిలో కొనసాగుతున్న విద్యా వ్యవస్థలకు న్యాయపరమైన చిక్కులు ఏర్పడడానికి ప్రధాన కారణం కేంద్రం అవలంబిస్తున్న ఒంటెద్దు పొగడ విద్యా నియమాలేనన్నారు.బడ్జెట్ కేటాయింపులలో ప్రధానంగా విద్యా వ్యవస్థకు ప్రాముఖ్యతను కల్పించినట్లయితే ప్రభుత్వ విద్యాసంస్థలు అనుకున్న స్థాయిలో అభివృద్ధి చెందగలవన్నారు.ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు మౌలిక సదుపాయాల అభివృద్ధి అనుకున్న స్థాయి కన్నా ఎక్కువగా ఏర్పాటు చేస్తూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి పేద విద్యార్థుల జీవితాలు అభివృద్ధి పరచుకోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెన్నుదండగా నిలవాలని కోరినారు.రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో కొనసాగుతున్న విద్యాసంస్థలకు విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులలో అధికంగా దోపిడీ జరుగుతుందని మేధావులు విద్యార్థులు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ ఆధారాలతో కూడిన పత్రిక రాతలు, వినతి పత్రాలు వేల సంఖ్యలో చేరిపోయి మూలుగుతున్నప్పటికీ అవినీతికి పాల్పడుతున్న అధికారులపై కిచ్చింతైన చర్యలు చేపట్ట లేకపోవడం ప్రభుత్వాలు అసమర్థతకు నిదర్శనంగా మారిపోయిందన్నారు.గట్టిగా నలుగురిని చర్యలు తీసుకుంటే ఇతరులు అవినీతికి పాల్పడడానికి ఎందుకు జడ్చుకోరన్నారు.రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో అవినీతి నిర్మూలించడానికి ప్రభుత్వం నూతన చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం చెల్లిస్తున్న లక్షల రూపాయల జీతాలను తీసుకుంటూ అవినీతికి పాల్పడుతున్న అధికారులను ఉద్యోగంలో కెళ్ళి తొలగించే చట్టాన్ని తీసుకొచ్చినట్లయితే అవినీతి పూర్తిగా నిర్మూలించబడుతుందన్నారు.ఇలాంటి అధికారులైన విద్యా వ్యవస్థలు ఆదర్శంగా నిలవాల్సింది పోయి అవినీతి కేంద్రాలకు అక్రమ నిలయాలకు అడ్డాలుగా మార్చేసుకుంటూ ప్రభుత్వాలను ప్రభుత్వాల పవర్ ను వ్యక్తిగత వ్యాపారాలకు వాడుకుంటూ ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను మోస్తారుగా నిర్వీర్యం చేస్తున్నారన్నారు.ప్రతి ఒక్కరూ పైస సంపాదనకే మరిగితే ప్రభుత్వ నిధులు దోపిడి జరగవా అంటూ మదనపడ్డారు.ఆదర్శవంతంగా నిలవాల్సిన విద్య అకాడమిక్ బోధలు అందకా అధికారుల రాజకీయ రొంపిలో నలిగిపోతున్నాయని బాధ వ్యక్తం చేశారు.పరిశోధన విద్య ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో పైసలకు అమ్ముడుపోతూ వ్యాపారంలా కొనసాగుతుండగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో రాజకీయంగా మారిపోయి అదిమీ వేయబడుతూ అనిచివేయబడుతూ ఇంచుమించుగా రాక్షసత్వాన్ని ప్రదర్శించే రాజకీయాలు జరుగుతున్నాయన్నారు.అధికారుల గొప్పదనం ప్రభుత్వం గుర్తించాలంటే పేద విద్యార్థులకు విద్యతోపాటు నాణ్యమైన పరిజ్ఞానాన్ని అన్నిటికి మించి మౌలిక సదుపాయాలను కల్పిస్తూ విద్యా పరిశోధనలను ఉన్నత స్థాయిలో బలోపేతం చేసి విద్యా ప్రమాణాలకు చేయూతనివ్వాలని సూచించారు.సంవత్సరం వారిగా జీతాల రూపంలో వేల కోట్ల రూపాయలు తీసుకుంటున్న అధికారులు కూడా అంతే స్థాయి వేల కోట్ల రూపాయలను అవినీతిమయం చేస్తూ అక్రమంగా ఆస్తులు సంపాదించుకుంటున్నారన్నారు.విద్యను బలోపేతం చేద్దాం విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుదాం అనుకునే అధికారులలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బలమైన వ్యక్తిత్వం కలిగిన అధికారులుగా కొనసాగుతున్న ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణ రెడ్డి ఉప చైర్మన్ ఆచార్య ఇటుకల పురుషోత్తములను తెలంగాణలోని అన్ని విద్యాసంస్థల,విశ్వవిద్యాలయాల అధికారులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ప్రభుత్వాలు ఉన్నపాటుగా విశ్వవిద్యాలయాలకు నిధులను కేటాయిస్తూ సహకరించకపోతే విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవ్వక తప్పదన్నారు.అరకోర నిధులు కేటాయించి ఆదుకుంటున్నామని జబ్బలు సర్చుకోవడం కాకుండా నిజాయితీతో నిధుల కేటాయింపు అధికంగా పెంచి విద్యా వ్యవస్థలను ఆదుకోవాలన్నారు.

## ప్రపంచ దేశాలు వరంగల్ మెగా టెక్స్టైల్ పార్క్ వైపు చూసే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం

**జై భీమ్ న్యూస్ వరంగల్**

గీసుగొండ మండలంలోని శాయంపేట హవెలి గ్రామంలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ (కే.యం.టి.పి) ను గురువారం సాన్ ఫ్రానిస్కో , బ్రూనై దౌత్య కార్యాలయ బృందం శ్రీకర్ కె రెడ్డి ఐ.ఫ.ఎస (ఇండియన్ ఫారెన్ సర్వీసెస్), రాములు అబ్బగాని ఐ.ఫ్.ఎస్(ఇండియన్ ఫారెన్ సర్వీసెస్)లతో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి సందర్శించారు. వస్త్ర పరిశ్రమలోని గణేశా, యంగ్ వన్, ఈకోటెక్ పరిశ్రమలను సందర్శించి అందులోని ఉత్పత్తులను వారు పరిశీలించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో ఉన్న పరిశ్రమలు, ఉత్పత్తి చేసే ప్రొడక్ట్ విధానాన్ని వాటి నిర్వహణపై తదితర అంశాలపై అధికారులు ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.ప్రపంచ దేశాలు వరంగల్ వైపు చూసేలా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహంతో ఎగుమతులు చేసే దిశగా టెక్స్ టైల్ పార్క్ లో ఉత్పత్తులు నిర్వహించనున్నట్లు తెలిపారు. వరంగల్‌లో తయారు అవుతున్న ముడి సరకులు భవిష్యత్తు లో ప్రపంచ వ్యాప్తంగా వస్త్ర పరిశ్రమను ప్రపంచ స్థాయిలో ఎగుమతులు చేసే దిశగా ఈ బృందం పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో టీ.జీ.ఐ.ఐ.సి జోనల్ మేనేజర్ అజ్మీర స్వామి నాయక్, తహసిల్దార్ రియాజుద్దీన్, రాజకుమార్, కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండాలి**
**కామారెడ్డి వరదల్లో అధికారుల కృషి ప్రశంసనీయం**
**నష్టానికి సంబంధించి నివేదికలు సిద్ధంచేయాలి**
**కేంద్రం నుంచి సాయం అందేలా చూడాలి**
**యూరియా కోసం పడిగాపులు పడకుండా చూడండి**
**కామారెడ్డిలో అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష**

**కామారెడ్డి,సెప్టెంబరు4(జై భీమ్ న్యూస్):**

వరదలు, విపత్తుల సమయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇటీవల కురిసిన వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లాకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. పంటలకు, ఆస్తులకు తీవ్ర నష్టం చేకూరిందన్నారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి వణికిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడంతో పాటు వరద బాధితులను సీఎం రేవంత్ పరామర్శించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి.. పంట, ఆస్తి నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించడం ద్వారా వరదల వల్ల ఎక్కువ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో పాల్గొన్నాయని తెలిపారు. సమస్య వచ్చినప్పుడు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరదలతో నష్టపోయిన అన్ని నియోజకవర్గాలకు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం వరద నష్టం వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, వైద్యం, ప్రాజెక్టులపై ప్రణాళిక ప్రకారం పని చేయాలని చెప్పారు. యూరియా సరఫరాలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరద నష్టం ఎక్కువగా జరగకుండా అప్రమత్తమై, సరైన సమయంలో స్పందించి చర్యలు చేపట్టిన అధికారులను ఆయన అభినందించారు. పరిపాలనా సౌలభ్యం కోసం వివిధ శాఖలను ఏర్పాటు- చేసుకున్నామని తెలిపారు. క్రైసిస్ మేనేజ్మెంట్ సమయంలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు వివిధ శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో వ్యవహరించాలని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పకడ్బందీగా అమలు చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఇంచార్జ్ మంత్రి సీతక్క ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను సమీక్షలో సీతక్క దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్‌ను రాబట్టుకోవాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత ప్రణాళికలు రూపొందించడానికి అధికారులు కృషి చేయాలని సీఎం వివరించారు. యూరియా రైతులు ఎక్కువ సేపు లైన్లో నిలబడి అలిసిపోతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలిసిపోవడం వల్ల అసలు యూరియా లేదని చెప్తున్నారని పేర్కొన్నారు. యూరియా సరిపడా అందుబాటులో ఉందని చెప్పుకొచ్చారు. అందరూ ఒకే దగ్గర ఉండేసరికి యూరియా కోసం ఉన్న లైన్ పెద్దగా కనిపిస్తుందని స్పష్టం చేశారు. లైన్లో చివర ఉన్న వారికి యూరియా ఇవ్వాలంటే 8 గంటల సమయం పడుతుందని వివరించారు. ఆ 8 గంటలు లైన్లో నిలబడలేక, సహనం కోల్పోయి.. ధర్నాలు చేస్తున్నారని అన్నారు. రైతులను ఎవరో ఒకరు తీసుకెళ్లి కావాలనే రోడ్ల మీద కూర్చో పెడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అలా కాకుండా వారికి టోకెన్లు ఇచ్చి సమయానికి యూరియా సరఫరా చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్, సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి జిల్లాలో సిఎం రేవంత్ పర్యటన

మొదటి పేజీ తరువాయి

అభినందించారు.కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు తోడుగా ఉండాలని నాయకులకు సూచించారు. గురువారం కామారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. భారీ వర్షాలతో నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు. బురుగిద్ద వద్ద ఇసుక మేటలు వేసిన పొలాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ క్రమంలో తమకు జరిగిన నష్టాన్ని రైతులు వివరించారు. అలాగే, లింగంపేట్‌లో బ్రిడ్జి పరిస్థితిని పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. బ్రిడ్జి కమ్ చెక్‌డ్యామ్ తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి. పోచారం ప్రాజెక్టు వరదలకు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడింది. తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేశాం. ప్రత్యక్షంగా మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం. పంటపొలాల్లో ఇసుక మేటలు తొలగించడానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తాం. పంట నష్టపరిహారం అందిస్తాం. రోడ్లు, ప్రాజెక్టులను మరమ్మతులు చేసేందుకు అధికారులు అంచనాలు రూపొందించాలి. అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు పూర్తిస్థాయిలో వరద నష్టాన్ని అంచనా వేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. లింగంపేట మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీశారు. కుర్దులో వరదలకు దెబ్బతిన్న ఆర్‌అండ్‌బీ వంతెనను పరిశీలించారు. వరదల సమయంలో వంతెన పరిస్థితిపై ఏర్పాటు- చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా వంతెన నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ లేదా బ్రిడ్జ్ కమ్ చెక్‌డ్యామ్ తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. పూర్తిస్థాయి అంచనాలతో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వరదలతో పేదలు, రైతులు, విద్యార్థులు నష్టపోయారు. విద్యార్థులందరికీ వెంటనే పుస్తకాలు అందజేయాలని ఆదేశించాం. వరదల్లో నష్టపోయిన బీడీ, ఇతర పరిశ్రమ కార్మికులను ఆదుకుంటాం. కొడంగల్ ఎలాగో.. నాకు కామారెడ్డి కూడా అలాగే. అధికారుల అప్రమత్తతతో ప్రాణనష్టం జరగలేదు. సహాయక చర్యల్లో నేతలు, అధికారులు పాల్గొన్నారు. పలు శాఖలను సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాం. ముంపు ప్రాంత ప్రజలను కలుసుకునేందుకే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం దిశగా ప్రయత్నాలు చేస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు దెబ్బతిన్నాయని ఆవేదనను వ్యక్తం చేశారు. మీ కష్టాలకు జరిగిన నష్టాలను చూడడానికే ఇక్కడికి వచ్చామని, శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. ఇసుక మేటలు తొలగించుకునేందుకు నిధులు మంజూరు చేస్తామని, కామారెడ్డిలో వరదలకు దెబ్బతిన్న పంటలకు నష్టం పరిహారం అందిస్తామని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు వరద నష్టాన్ని అంచనా వేయాలని చెప్పారు. వరద బాధితులని పరామర్శించి అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. పిఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు ఉన్నారు.

# కుటుంబ కలహాలతో వ్యక్తి దారుణం

**ముగ్గురు పిల్లలను చంపి ఆత్మహత్య**

**నాగర్‌కర్నూల్,సెప్టెంబరు4(జై భీమ్ న్యూస్):**

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘోరం జరిగింది. తన ముగ్గురు పిల్లలపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కిరాతక తండ్రి.. ఆపై తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా యర్రగొండపాలేం మండలం పెద్దబోయపల్లికి చెందిన గుత్తా వెంకటేశ్వర్లు, దీపిక దంపతులు. వీరికి కుమార్తెలు మోక్షిత (8), వర్షిణి (6), శివధ(4) ఉన్నారు. భార్యతో కలహాల నేపథ్యంలో గత నెల 30న కుమార్తెలు, కుమారుడిని తీసుకుని వెంకటేశ్వర్లు శ్రీశైలం వెళ్లాడు. అక్కడి నుంచి అదేరోజు రాత్రి పిల్లలను తీసుకుని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం హాజీపూర్‌కు వెళ్లాడు. 31న ఉప్పునుంతల మండలం సూర్యతండా సమీపంలో చిన్నకుమార్తె వర్షిణి, కుమారుడు శివధర్మపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఆ తర్వాత కల్వకుర్తి మండలం తాండ్ర సమీపంలో పెద్దకుమార్తె మోక్షితను కూడా అదే తరహాలో చంపేశాడు. అనంతరం కల్వకుర్తి పట్టణానికి వెళ్లి పురుగుల మందు కొనుగోలు చేసి తాగాడు. వెల్దండ మండలం పెద్దాపుర్ శివారు బూరకుంట వద్ద బుధవారం ఉదయం వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యమైంది. వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యం కావడంతో అతడి సోదరుడు మల్లికార్జునరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్దండ ఎస్సై కురుమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు చిన్నారుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. సీసీ కెమెరాలు పరిశీలించారు. దర్యాప్తులో భాగంగా హైదరాబాద్-శ్రీశైలం జాతీయరహదారికి ఇరువైపులా ప్రత్యేక బృందాలు గాలింపు కొనసాగించాయి. ఈ క్రమంలో కాలిపోయిన స్థితిలో చిన్నారుల మృతదేహాలు లభ్యమయ్యాయి.

# ఖైరతాబాద్ మహాగణపతి వద్ద భక్తజనసంద్రం

**భారీగా తరలివచ్చిన భక్తజనం**

**హైదరాబాద్,సెప్టెంబరు4(జై భీమ్ న్యూస్):**

ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకునేందుకు లక్షలాదిగా భక్తులు పోటెత్తారు. దర్శనానికి చివరి రోజు కావడంతో గురువారం సాయంత్రం భక్తులు తరలివస్తుండటంతో ఖైరతాబాద్ పరిసరాలు భక్త జనసంద్రంగా మారాయి. ముందస్తు నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా బడా గణేశ్ దర్శనానికి గురువారం రాత్రి 11 గంటల వరకు క్యూలైన్‌లో ఉన్న భక్తులను మాత్రమే అనుమతించారు. శుక్రవారం నిమజ్జన ఏర్పాట్లు చేసేయాల్సి ఉన్నందున దర్శనానికి అవకాశం లేదని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. దర్శనానికి కొన్ని గంటల సమయం మాత్రమే ఉండటంతో భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో వీఐపీ దర్శనాలు నిలిపివేశారు. క్యూలైన్‌లో ఉన్న వారినే అనుమతించారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో భక్తులు ఖైరతాబాద్ గణపతిని దర్శించుకున్నారు. బుధవారం తోపులాట జరిగి పలువురు స్పృహ కోల్పోయిన విషయం తెలిసిందే. భక్తుల రద్దీ దృష్ట్యా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు- చేశారు. ఈ క్రమంలో ట్రాఫిక్ క్రమబద్దీకరించారు.

## సంపాదకీయం

# జిఎస్టీతో దోపిడీకి సమాధానమేదీ !

జిఎస్టీ పేరుతో ఒకేదేశం..ఒకే పన్ను అంటూ ఇంతకాలం ప్రజలను పీల్చి పిప్పి చేసేశారు. లబోదిబో మంటున్నా వినకుండా గత దశాబ్దకాలంలో లక్షల కోట్లు లాగేశారు. ఇప్పుడు జిఎస్టీ సంస్కరణలు అంటూ కొంతమేర తగ్గించి చంకలు గుద్దుకుంటున్నారు. జిఎస్టీ ప్రవేశ పెట్టినప్పుడే హేతుబద్దత గురించి అన్ని వర్గాల ప్రజలు నాయకులు అనేక వినతులు చేసినా పెడచెవిన పెట్టారు. అధికారం ఉందికదాని ఇష్టానుసారం పన్నులు పెంచారు. ముక్కుపిండి వసూలు చేశారు. ఆర్థికవృద్ధి మందగించడం, గృహ రుణాలు పేరుకుపోవడం, పొదుపు క్షీణించడం, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్‌లే జీఎస్టీ రేట్ల మార్పునకు కారణమని భావించాలి. దేశం ఆర్థిక శక్తిగా ఎదగడానికి పన్నుల విధానం తోడ్పడాలే కానీ, గుదిబండ కాకూడదు. నిజానికి పన్నులు హేతుబద్దంగా ఉండాలి. భారతదేశం లో పేద మధ్య తరగతి ప్రజలే ఎక్కువ. వారి జీవితాలు అంతంత మాత్రమే. వీటిని గుర్తించకుండా 18,28శాతం వరకు జీఎస్టీ పేరుతో వసూళ్లు చేశారు. ఇప్పుడేమో సంస్కరణలు అంటూ ప్రధాని మోడీ మాట్లాడుతున్నారు. స్వాతంత్య్ర దినోత్సవ ప్రసంగంలో జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడాను. మా ప్రతిపాదనలకు జీఎస్టీ కౌన్సిల్ అంగీకారం తెలిపింది. ఈ విషయం ప్రజలతో పంచుకోవడం సంతోషంగా ఉంది. జీఎస్టీ సంస్కరణలు పౌరుల జీవితాలను మెరుగుపరుస్తుందని అనడం వంచించడం తప్ప మరోటి కాదు. ఈ సంస్కరణలు ప్రవేశంలోనే ఎందుకు ఆలోచించలేదన్నది ముఖ్యం. ఇన్నాళ్లూ ప్రజలు నష్టపోయిన దానికి బాధ్యత ఎవరిది. కరోనా సమయంలో ప్రజలు హాహాకారాలు చేసినా జిఎస్టీ తగ్గించాలని గుర్తుకు రాలేదు. ఓట్ల కోసం పథకాలు ప్రకటించడం, పన్నులు వసూలుచేసి పందేరం చేయడం పాలన కాదు. ప్రజలు స్వేచ్ఛగా పన్నులు కట్టగలిగేలా పన్ను విధానం ఉండాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ కూడా అలాగే ఉండాలి. నల్లడబ్బు రూపంలో డబ్బులు తరలకుండా సరళీకృతపన్ను విధానాలు ఉండాలి. కానీ మోడీ ఇవేవీ ఆలోచన చేయడం లేదు. సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంది. ఆమోదించిన మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు కలుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. అంటే ఇంతకాలం వీరంతా నరకం అనుభవించి నట్లుగానే గుర్తించాలి. దేశంలో దసరా, దీపావళికి ముందే పండుగ వస్తోంది. పండుగ సరుకులన్నీ అగ్గువకే అందివస్తాయని అంటున్నారు. నిజానికి మనదేశంలో 5శాతం గరిష్ట పన్నులు విధానం సరిపోతుంది. ప్రతి ఒక్కరూ పన్నులు కట్టేలాగా, అవి దేశ అభివృద్ధికి వినియోగించేలా ఉండాలి. ప్రస్తుత సరళీకరణతో పాలు, పనీర్, బిస్కెట్లు-, సబ్బులు, షాంపూల నుంచి ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, చిన్న కార్లు, బైకుల దాకా ధరలు దిగొస్తాయని అంటున్నారు. ఆరోగ్య, జీవిత బీమా మరింత చేరువ అవుతోంది. ఇంతకాలం జీవితబీమాపైనా జిఎసట్‌ఈ విధించారు. జీవితాబీమాపైనా పన్ను విధించడం ఎత్తేస్తే మంచిది. దసరా నవరాత్రులు ప్రారంభమయ్యే ఈ నెల 22వ తేదీ నుంచి జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ బుధవారం పచ్చజెండా ఊపింది. ప్రస్తుతమున్న నాలుగు శ్లాబులు ఇకపై 5శాతం, 18శాతం పన్నురేట్లకే పరిమితం కానున్నాయి. ఆరోగ్య, జీవిత బీమాపై జీఎస్టీ రద్దుతోపాటు- 33 రకాల అత్యవసర మందులపై ప్రస్తుతమున్న 12శాతం పన్నును పూర్తిగా తొలగించారు. నిజానికి కరోనా తరవాత ఔషధాల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ఎంతగా అంటే వందనుంచి ఒక్కో ఔషధంపై 500 శాతం వరకు పెరిగింది. ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజల్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. వ్యవసాయం, వైద్య రంగానికి ఊరట కలిగించే నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. జీఎస్టీ ఫైలింగ్‌ను కూడా సరళతరం చేస్తున్నామన్నారు. కొత్త స్లాబ్‌లతో పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలుగుతుందన్న నిర్మలా సీతారామన్ చాలా ఆహార పదార్థాలపై సున్నా శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. పేదలు, సామాన్యులు అధికంగా వాడే వస్తువులపై 5శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. ప్రాణాధార ఔషధాలపై ఎటువంటి పన్ను లేదు. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్టీ- మండలి.. పండగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది. వ్యక్తిగత బీమా పథకాలపై జీఎస్టీ- రద్దు చేయడం.. కోట్ల మందికి బీమాను చేరువ చేసేందుకు ఉపయోగపడనుంది. ఇంతవరకు బాగానే ఉన్నా ఔషధరంగంపై కట్టడి చేయాలి. ధరలను పెంచుతున్న ఫార్మా కంపెనీలకు ముకుతాడు వేయాలి. నిర్మాణ రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. అమెరికాను సుంకలపై తిడుతూ మనమే మన ప్రజలపై అత్యధిక సుంకాలను విధించుకోవడం సరికాదు. విమానయానరంగం ప్రజలకు మరింత చేరువ కావాలి. ప్రస్తుత విమాన టిక్కెట్ ధరలను సమీక్షించాలి. ఇందుకు రాజకీయంగా ఖర్చులు తగ్గించు కోవాలి. జీత భత్యాలను తగ్గించాలి. రాజకీయ నాయకుల పెన్షన్లు ఎత్తేయాలి. ఇవన్నీ చేస్తే జిఎస్టీలతో ప్రజలను వేధించడంతగ్గగలదు. రాజకీయ ఖర్చులు, అవినీతి కారణంగా దేశం భ్రష్టుపడుతున్న వేళ సంస్కరణలు ఈ దిశగా సాగాలి. రాష్ట్రాల్లో ఇష్టారీతిన ఉచిత పథకాలు ప్రకటించడం, జిఎస్టీ డబ్బుల కోసం కేంద్రం వద్ద యాచించడం రాష్ట్రాలు మానుకోవాలి. ఇలా చేయడం ప్రజలను పీడించి పన్నులు వేయడం తప్ప మరోటి కాదని గుర్తించాలి.


# వెలిచాలను వెలివేయండి


## దళిత సంఘాల జెఎసి డిమాండ్

**కరీంనగర్,సెప్టెంబరు4(జై భీమ్ న్యూస్):**

జిల్లా కాంగ్రెస్‌లో మరోసారి అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యాయి. మానకొండూరు నియోజకవర్గానికి చెందిన దళిత సంఘాల జేఏసీ, కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి వెలిచాల రాజేందర్ రావును కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసింది. గత ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ- చేసిన రాజేందర్ రావు, ఎస్సీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నాడని పలువురు నేతలు ఆరోపించారు. జిల్లాలో జరిగే కాంగ్రెస్ కార్యక్రమాల్లో ప్రోటోకాల్‌ను ఉల్లంఘిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఫొటోలు ఫ్లెక్సీలలో ముద్రించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్సీ సంఘాలు తెలంగాణ చౌక్‌లో నిరసన తెలిపాయి. కాంగ్రెస్ నేత రాజేందర్ రావు ఫ్లెక్సీని తగలబెట్టేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణను అణగదొక్కే ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తూ, వెంటనే వెలిశాల రాజేందర్ రావును కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలని ఎస్సీ దళిత సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది.

# వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి





**తక్షన సాయం అందించి రాష్ట్రాన్ని ఆదుకోండి**
**దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం వాటిల్లింది**
**కేంద్రహోంమంత్రి అమిత్ షా,నిర్మలా సీతారామన్‌లకు వినతి**
**తక్షణ సాయం అందించాలని కోరిన మంత్రులు భట్టి, తుమ్మల**

**న్యూఢిల్లీ,సెప్టెంబరు4(జై భీమ్ న్యూస్):**

ఇటీవలి వర్షాలు వరదలను జాతీయ విప్తతుగా గుర్తించి తగన సాయాన్ని అందించాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, నిర్మాలా సీతరామన్‌లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వర్షాలు, పంట నష్టం గురించి అమిత్ షాకు వీరు వివరించారు. ఆగస్టు 25-28 మద్య కురిసిన వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణ, అత్యవసర మరమ్మతులకు నిధులు ఇవ్వాలని కోరారు. పంటలు, ప్రజల ఆస్తులు, రహదారులు, చెరువులకు జరిగిన నష్టంపై వివరణ ఇచ్చారు. దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం జరిగిందని, రాష్ట్రానికి విపత్తు నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం మంత్రిని కోరారు. గతేడాది సెప్టెంబర్‌లో వరదల వల్ల రూ.11,713 కోట్ల నష్టం జరిగితే.. రూ.416.80 కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. కేంద్రం మరిన్ని విపత్తు నిధులు ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులు, రుణాలు తదితర అంశాలపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి విన్నవించారు. పామాయిల్‌పై తగ్గించిన సుంకాల వల్ల రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతారని వివరించినట్టు- మంత్రులు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న విద్యాసంస్థలకు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచనాలను వివరించనున్నట్టు చెప్పారు. తాజా భారీ వర్షాలు, వరదలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం అయిన నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ- ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితులను వివరించారు. మధ్యాహ్నం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో సమావేశమైన భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, లోన్ రీస్ట్రక్చరింగ్ అంశాలపై చర్చించారు. అంతేకాదు, తెలంగాణలో విస్తారంగా పండించే పామాయిల్‌పై విధిస్తున్న సుంకాలను తగ్గించాలని కోరారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలన్న విజ్ఞప్తులను కూడా నిర్మల సీతారామన్ దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రంలో వరదల వల్ల జరిగిన భారీ నష్టాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లి, కేంద్రం నుంచి సహకారం కోరామని భట్టి తెలిపారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణలో వందేళ్లలో ఎన్నడూ లేని విధంగా వర్షపాతం నమోదైందని, దాంతో రహదారులు, పంటలు, ఆస్తులకు విపరీత నష్టం జరిగిందని పేర్కొన్నారు. మొన్న ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే చేశారు. ఇవాళ ప్రత్యక్షంగా పర్యటించారు. ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షాకు అందజేసామని అన్నారు. త్వరలో పూర్తి నివేదికను కూడా సమర్పిస్తాం అని తెలిపారు. అలాగే, గతంలోనూ వరదల సమయంలో కేంద్ర బృందాలు వచ్చి పర్యటించినప్పటికీ, ప్రత్యేకంగా ఎలాంటి వరద సాయం రాష్ట్రానికి అందలేదని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం ప్రత్యేక గ్రాంట్లు ఇస్తోంది. అదే విధంగా తెలంగాణకు కూడా ప్రత్యేక గ్రాంట్ కేటాయించాలి. వరదల కారణంగా ఇప్పటివరకు జరిగిన నష్టం సుమారు రూ.5 వేల కోట్లు-. ఈ ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షా కి అందజేసామని తుమ్మల స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రుల ఈ ఢిల్లీ పర్యటనపై అన్ని వర్గాల దృష్టి సారించింది. వరద నష్టంపై కేంద్రం స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అన్న ఆసక్తి నెలకొంది.

# విద్యార్థులకు గుడ్ న్యూస్, స్కూళ్లు బంద్..!

**విద్యార్థులకు సంతోషకరమైన వార్త చెప్పింది రాష్ట్ర ప్రభుత్వం. నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించింది.**
**ఈ వార్తతో విద్యార్థులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇంతకీ నేడు సెలవు ఎందుకు ఇచ్చారు? అనేది ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..**
**స్కూళ్ల హాలీడేకు ప్రధాన కారణం**




సెప్టెంబర్ 5ను పలు రాష్ట్రాలు సెలవు దినంగా పాటిస్తున్నాయి.దానికి కారణం మిలాద్-ఉల్-నబి.ఇది ముస్లింలకు సంబంధించిన మతపరమైన వేడుక.దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఈ వేడుక సందర్భంగా సెలవు ప్రకటించడం ఆనవాయితీగా వస్తోంది. విద్యా క్యాలెండర్ లోనూ ఈ పండుగను ప్రత్యేకంగా మెన్షన్ చేస్తారు. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా సెలవు ప్రకటిస్తుంది.ఇప్పటికే ఈ వేడుకకు సంబంధించి అన్ని రాష్ట్రాల్లో విద్యాశాఖలు రేపు సెలవు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశాయి. మిలాద్-ఉల్-నబి సందర్భంగా రేపు సెలవు ప్రకటిస్తున్నట్లు ఢిల్లీ,ఉత్తరప్రదేశ్,మహారాష్ట్ర, కర్ణాటక,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,తమిళనాడు సహా పలు ప్రభుత్వాలు ప్రకటించాయి.పాఠశాలలు, కళాశాలలు,ప్రభుత్వ కార్యాలయాలను మూసివేయనున్నట్లు తెలిపాయి.

**వినాయ నిమజ్జనం కూడా..**

ఇక తెలంగాణ వ్యాప్తంగా రేపు వినాయక నిమజ్జనం జరగనుంది.ఈ నేపథ్యంలో సెలవు ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామాల నుంచి మొదలు కొని హైదరాబాద్ వరకు తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరనున్నాడు. వినాయక శోభాయాత్రలతో అన్ని ప్రాంతాలు కోలాహలంగా మారనున్నాయి. ఈ నేపథ్యంలో పిల్లలు కూడా ఈ వేడుకల్లో పాల్గొని ఉత్సాహంగా గడపనున్నారు.హైదరాబాద్ సహా జిల్లాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున సెలవు ప్రకటించాలని నిర్ణయించింది. మొత్తంగా ఒకే రోజు ముస్లింల వేడుక అయిన మిలాద్-ఉల్-నబి, హిందువుల వేడుక అయిన గణేష్ నిమజ్జనం రావడంతో రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించింది. సెలవుకు సంబంధించిన వివరాలను విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలను సంప్రదించి తెలుసుకోవాలని అధికారులు సూచించారు.

**ఉత్తరాదిలో పలు రాష్ట్రాల్లో కొనసాగుతున్న సెలవులు**

అటు ఉత్తరాదిలోని పలు రాష్ట్రాల్లో సెలవులు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా,పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకాశ్మీర్ సహా పలు రాష్ట్రాల్లో సెప్టెంబర్ 5 వరకు సెలవులు ప్రకటించారు.అక్కడ గత కొద్ది రోజులుగా భారీ వర్షాలు,ఆకస్మిక వరదలు అల్లకల్లోలం సృష్టించాయి. పలు జిల్లాల్లో రహదాలు ధ్వంసం అయ్యాయి. బ్రిడ్జిలు కూలిపోయాయి. విద్యా సంస్థలు నీట మునిగాయి. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించాయి. వాతావరణ పరిస్థితులు చక్కబడే వరకు విద్యాసంస్థల మూసివేత కొనసాగుతుందని పంజాబ్, హర్యానా రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా వెల్లడించాయి.

# కడిపికొండ 44వ ఇందిరమ్మ కాలనీ డెవలప్మెంట్ కమిటీ అధ్వర్యంలో

## గణపతి నవరాత్రుల సందర్బంగా మహా అన్నదానం



**(జై భీమ్ న్యూస్ వరంగల్ ప్రతినిధి)**

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44 వ డివిజన్ కడిపికొండ పరిధి లో ఉన్నా ఇందిరమ్మ కాలనీ లో మహా అన్నదానం నిర్వహించడం జరిగిందని డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు ర్యాకల సత్యం తెలిపారు.ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ బస్కే శ్రీలేఖ కృష్ణ, కాంటెస్ట్ కార్పొరేటర్ కంకణాల శ్రీదేవి సంపత్ రెడ్డి, 44 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజరాపు స్వామి హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం బస్కే శ్రీలేఖ కృష్ణ మాట్లాడుతూ అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొనే అతి ముఖ్యమైన పండుగ ఈ గణపతి నవరాత్రులు అని అన్నారు. అన్నదానము చేయడం అంటే ఆకలితో ఉన్న వారిని అహ్వానించి వారిని అతిథిగా భావించి అన్నదానం చేసినందుకు కమిటీ సభ్యులకు అభినందనల తెలిపారు.కంకణాల శ్రీదేవి సంపత్ రెడ్డి మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసే అవకాశం దొరకడం కూడా ఒక అదృష్టం గా భావించాలి అని అన్నారు.రాజరాపు స్వామి మాట్లాడుతు ప్రతి ఒక్కరూ సమాజ సేవ లో భాగస్వామ్యం కావాలి అని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిలువేరు కర్ణాకర్, జిల్లా నాయకులు నర్మెట వెంకటరమణ గౌడ్,నర్మెట వేణు,విజ్జగిరి,శ్రీనివాస్,సదానందం గౌడ్,ఇలాసాగరం రామస్వామి,అంకెశ్వరపు నాగేశ్వరావు,చీకట్ల సంపత్ గౌడ్, బండి దేవేందర్, బండ కనకసాయిలు, బండి రాజేందర్ గౌడ్,ఎల్లగౌడ్,మట్టేడ నరేష్,జాటోత్ శంకర్, జితేందర్,పాండు,బిక్కు,కమిటీ సభ్యులు,మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం ఆందోళన

## గ్రోమోర్ సెంటర్‌పై రైతుల దాడి

**మహబూబాబాద్,సెప్టెంబరు4(జై భీమ్ న్యూస్) :**

యూరియ కోసం ఆందోళనకి దిగిన రైతులు మహబూబాబాద్‌లో గ్రోమోర్ సెంటర్‌పై రాళ్ల దాడి చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. క్యూలో ఉన్నవారికి మధ్యాహ్నం తర్వాత యూరియా ఇస్తామన్న సిబ్బంది.. ఇవ్వకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు గోదాంపై దాడి చేసి యూరియా బస్తాలు ఎత్తుకెళ్లారు. యూరియా స్టాక్ ఉన్నప్పటికీ విక్రయించలేదని రైతులు ఆరోపించారు. గ్రోమోర్ సెంటర్ ముందు కర్రలు వేసి నిప్పు పెట్టారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు... యూరియా బస్తాలు తీసుకెళ్తున్న రైతులను అడ్డుకున్నారు.

జై భీమ్ POWER OF PEOPLE

# అత్యంత గొప్ప పథకం కల్యాణలక్ష్మీ పథకం







**నిరుపేద తల్లిదండ్రులకు వరం కల్యాణలక్ష్మి పథకం**
**పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్ధిక సహాయం**
**కుల వృత్తులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**
**అత్యంత ప్రమాదకరమైన వృత్తి గీత వృత్తి**
**గీతా కార్మికుల రక్షణకు కాటమయ్య సురక్షా కిట్స్ పంపిణీ**

జై భీమ్ న్యూస్ జనగాం

రాష్ట్రంలోని నీరుపేద ప్రజల జీవన శైలిని మార్చాల్లన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, కాటమయ్య సురక్షా కిట్స్ పంపిణి కార్యక్రమానికి జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య , ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మండలానికి సంబందించిన 24మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 24లక్షల 02వేల 784రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని 7మండలాలకు సంబందించిన 300మంది గీతా కార్మికులకు కాటమయ్య సురక్షా కిట్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. బాల్యవివాహాలకు అడ్డుకట్ట వేయాలన్న ప్రధాన ఉద్దేశంతోనే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈ పథకాల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహకారం అందించడంతో పాటు, వారి జీవన శైలిలో మార్పు రావడమే ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో అక్రమాలు చోటు చేసుకుంటే సంబంధితులపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ పథకం వర్తించాలంటే తప్పనిసరిగా వధువు వయసు 18 సంవత్సరాలు పూర్తయి ఉండాలని గుర్తు చేశారు. అలాగే, తెలంగాణలోని ప్రతి వర్గాన్ని తమ కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని, అందుకే కల్లుగీత కార్మికుల భద్రత కోసం కాటమయ్య కిట్స్ అందజేస్తున్నామని చెప్పారు. కులవృత్తులను ప్రోత్సహించే దిశగా శిక్షణ కల్పించి, అవసరమైన కిట్స్ అందజేయడం ద్వారా జీవనోపాధిని బలోపేతం చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఎక్కడా అవినీతి, అక్రమాలకు అవకాశం లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న రెండు నెలలో చెక్కులు అందజేస్తున్నామని, ఇందుకు ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎవరైనా డబ్బులు అడిగితే తన చెప్పాలని సూచించారు. ఎమ్మెల్యే గా ఎన్నికైన ఏడాదిన్నర కాలంలోనే సుమారు 1000మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 10కోట్ల రూపాయల విలువగల చెక్కులు పంపిణి చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ మంది గౌడ కులస్తులు ఉన్నారని అందులో చాలా మంది గీత వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. అత్యంత ప్రమాదకరమైన వృత్తుల్లో గీత వృత్తి ఒకటని అన్నారు. గీతా కార్మికులు ఎవరైనా తాటి చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదానికి గురైతే కుటుంబం రోడ్డున పడాల్సిన పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం గీతా కార్మికులు ప్రమాదలను తగ్గించడానికి గీతా కార్మికులకు శిక్షణ అందించి కాటమయ్య సురక్షా కిట్స్ ను అందజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 3విడతలలో 900మందికి కాటమయ్య సురక్షా కిట్స్ పంపిణి చేసినట్లు వెల్లడించారు. గీతా కార్మికులు ప్రమాదంలో చనిపోతే 5లక్షల భీమా సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. గీతా తాటి చెట్టు ఎక్కేటప్పుడు అప్రమతంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ నిలుస్తుందని అన్నారు. మన పథకాలను పక్క రాష్ట్రాలు అమలు చేయడం మన పథకాల గొప్పతనానికి నిదర్శనమని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజలకు ఉచిత సన్న బియ్యం పంపిణి, నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు, ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే జనగామ జిల్లా రెండవ స్థానంలో ఉందని అందుకు కారణం మన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గమేనని తెలిపారు. నియోజకవర్గంలో 95శాతం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టమని అన్నారు. రానున్న 3ఏళ్లలో 10వేల ఇందిరమ్మ ఇల్లు రానున్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో, ఎక్సైజ్ సూపరేండెంట్, తహసీల్దార్, ఎంపీడివో, జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకుల సమస్యలు, ఇంటర్ విద్యార్థుల సమస్యలపై తెలంగాణ ఇంటర్ విద్య డైరెక్టర్ శ్రీ కృష్ణ ఆదిత్య ని కలిసినా జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ బాధ్యులు

జై భీమ్ న్యూస్ హైదరాబాద్

2023 బ్యాచ్ రెగ్యులరైజ్డ్ అధ్యాపకుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇతర సమస్యల పరిష్కారం కొంసం జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ తో టీ.జీ.జె.ఎల్.ఎ లాబి475 సమావేశం. తెలంగాణ రాష్ట్రంలోని పనిచేస్తున్న 3200 మంది నూతన అధ్యాపకులకు సంబంధించిన రెండవ ఇంక్రిమెంట్, ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ విధులు , ఇతర సమస్యల గురించి హైదరాబాదులో గౌరవ ఇంటర్ విద్య డైరెక్టర్ శ్రీకృష్ణ ఆదిత్య తో సమావేశమై పలు సమస్యలను వారి దృష్టికి తీసుకు వెళ్లినట్టు తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్బి475 రాష్ట్ర అధ్యక్ష /ప్రధాన కార్యదర్శులు, డాక్టర్ వి శ్రీనివాస్, డాక్టర్ కుప్పిశెట్టి సురేష్ తెలిపారులి హైదరాబాదులో ఇంటర్ విద్య కార్యాలయంలో సంఘ గౌరవ సలహాదారు డాక్టర్ అందే సత్యం ఆధ్వర్యంలో తమ సంఘం కలిసి క్రింది విషయాలను గౌరవ ఇంటర్ విద్య డైరెక్టర్, దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని తెలిపారు. 2023 బ్యాచ్ నూతన అధ్యాపకులకు రెండవ ఇంక్రిమెంట్ వెంటనే చేయాలని యూజీసీ గుర్తింపు ఉండి అధర్ స్టేట్ యూనివర్సిటీలో పీజీ చేసిన వారి సర్టిఫికెట్లు వెంటనే వెరిఫికేషన్ చేయాలని, రోస్టరు రిజర్వేషన్ పాయింట్లు కేటాయించి ప్రొబేషన్ డిక్లరేషన్ పూర్తి చేయాలని ఎఫ్ఎస్సి ప్రిన్సిపాల్ విషయంలో సీనియర్లకు అవకాశం కల్పించాలని 2023 మే నెలలో క్రమబద్ధీకరించబడ్డ అధ్యాపకులను ,ఆర్.సీ.జె.ఎల్ కాకుండా 2023 బ్యాచ్ జూనియర్ లెక్చరర్స్‌గా తదుపరి ఏ ఉత్తర్వులు లోనైన పేర్కొనాలనిలినూతన అధ్యాపకులకు మెడికల్ అండ్ స్పాంజ్ అవసరం ఉన్నవారికి ఓ. డీ/డిప్యూషన్ సౌకర్యం కల్పించాలని ఈ మధ్యకాలంలో ఇంటర్ విద్యా డైరెక్టర్ నుంచి వచ్చిన మోడల్ టైం టేబుల్ వలన కింది స్థాయిలో



ఎదురవుతున్న ఇబ్బందులు పరిష్కరించాలని,ఇంటర్ బోర్డు నుంచి నిర్వహిస్తున్న ఆన్లైన్ క్లాసెస్ సాయంత్రం మూడు గంటల నుంచి నిర్వహించాలనిలి2024 సెలవులలో పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించిన అధికారులు ,సిబ్బంది, అధ్యాపకులకు, ఈ.ఎల్.సి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయాలని గత సంవత్సరం పని చేసిన కాంట్రాక్టు /పార్ట్ టైం /గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యాపకుల రెన్యువల్ ఉత్తర్వులు విడుదల చేసి ఐదు నెలల వేతన బకాయిలు చెల్లించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని ,విద్యార్థులకు ఏకరూప దుస్తులను, ఐడెంటి కార్డులను పంపిణీ చేయాలని నూతన అధ్యాపకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కొరకు గౌరవ ఇంటర్ విద్యా కార్యాలయంలో ఆర్జెడి ఆఫీసులో ప్రత్యేకంగా లైసెన్ ఆఫీసర్లను ఏర్పాటు చేయాలని మొదలైన సమస్యల పరిష్కార కొరకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. మరికొన్ని సమస్యలను గౌరవ కమిషనర్ దృష్టికి ,గౌరవ ఇంటర్ విద్య జాయింట్ డైరెక్టర్,కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ జయప్రదబ్బాయి దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గౌరవ ఇంటర్ విద్య



డైరెక్టర్ గారు సానుకూలంగా స్పందిస్తూ, వారం రోజుల వీటికి సంబంధించిన విషయాలను తెలియజేస్తామని తెలియజేస్తూ, ఏ ఒక్క అధ్యాపకుని కి నష్టం జరగదని ధైర్యంగా ఉండాలని తెలియజేస్తూ, కళాశాలలో విద్యార్థుల అటెండెన్స్ పెంచడానికి సహకరించాలని అదేవిధంగా ఆన్లైన్ క్లాసులు సక్రమంగా కొనసాగడానికి త్వరలో ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు డిజిటల్ బోర్డులు త్వరలో పంపిస్తామని తెలియజేశారు . రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడి ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేసి ఆర్థిక నిధులు తీసుకురావడం ప్రయత్నం చేస్తున్నామని తెలుపుతూ అధ్యాపకులు అధికారులు అందరూ కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాల బలోపితం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా గౌరవ ఇంటర్ విద్య డైరెక్టర్ శ్రీకృష్ణ ఆదిత్య ఐఏఎస్ కి, ఆర్జెడి జయప్రదబ్బాయికి ధన్యవాదాలు తెలియజేయడం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ వి. శ్రీనివాస్, డాక్టర్ కొప్పిశెట్టి సురేష్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయన శ్రీనివాస్ ,సాయిలు, కేపీ శోభన్ బాబు, సంగీత, విశాలాక్ష్మి, రాష్ట్ర జిల్లా నాయకులు గంగాధర్, సందీప్ కుమార్, పాతూరి రాజిరెడ్డి, డాక్టర్ ఎల్లా స్వామి, అత్తినేని శ్రీనివాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టీ స్లాబ్‌ల తగ్గింపు

**అమరావతి,సెప్టెంబరు 4(జై భీమ్ న్యూస్):**

జీఎస్టీ స్లాబ్‌లు తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. జీఎస్టీ స్లాబ్ లను మారుస్తూ తీసుకువచ్చిన సంస్కరణల్ని స్వాగతిస్తున్నట్టు- తెలిపారు. ఫలితంగా నిత్యావసరాలు, విద్యా, ఆరోగ్య రంగం, వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన పన్నులు గణనీయంగా తగ్గుతాయని వెల్లడించారు. ఈ నిర్ణయం పేదలకు వరంగా, అభివృద్ధి కారకంగా ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు. సమాజంలోని వేర్వేరు వర్గాలకు, ప్రత్యేకించి రైతుల నుంచి వ్యాపారుల వరకూ ప్రయోజనం కలుగుతుందని చెప్పుకొచ్చారు.

జీఎస్టీ స్లాబ్స్ తగ్గిస్తూ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి అభినందనలు తెలియచేస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సవరణలపై ఇచ్చిన హామీని నెరవేర్చిందని ఉద్ఘాటించారు. ఇప్పుడు జీఎస్టీ భారాన్ని తగ్గించడం ద్వారా తదుపరి తరం సంస్కరణలను ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు పవన్ కల్యాణ్. పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల ఆరోగ్య సంరక్షణకు ఇది గణనీయమైన ఉపశమనమని చెప్పుకొచ్చారు. విద్య, బీమాపై జీఎస్టీని పూర్తిగా తొలగించడం వల్ల ప్రజలకు భారం లేకుండా ఉంటుందని వెల్లడించారు. పేదల భవిష్యత్తును మరింత వృద్ధి చేయడాన్ని తాను ప్రత్యేకంగా స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు పవన్ కల్యాణ్.

## నానో యూరియా అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



జై భీమ్ న్యూస్ వరంగల్

నర్సంపేట మండలం గురజాల గ్రామంలో గురువారం డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారీ చేసే ప్రదర్శన, అవగాహన కార్యక్రమంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రైతులు వివిధ పంటలకు నానో యూరియా వాడకం వల్ల పంటలకు కావలసిన నత్రజని అందడంతో పాటు రైతులకు ఖర్చు, శ్రమ తగ్గుతుందని అన్నారు. యూరియా కంటే నానో యూరియా మెరుగ్గా పనిచేస్తుందని, కాబట్టి అధికారులు కూడా రైతులకు నానో యూరియా పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని అన్నారు. నానో యూరియాను డ్రోన్ల ద్వారా పిచికారి చేయొచ్చు కావున తక్కువ సమయం తక్కువ నీటితో, సమయం వృధా కాకుండా ఉపయోగపడుతుందని అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ రైతులు నానో యూరియా వినియోగించడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ శోభయాత్ర కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్




జై భీమ్ న్యూస్ వరంగల్

వరంగల్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని సెంట్రల్, ఈస్ట్,వెస్ట్ జోన్ల పరిధిలోని అన్ని గణేష్ నిమజ్జనోత్సం శోభయాత్ర సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు.గణేష్ నిమజ్జనోత్సవ శోభయాత్ర శాంతియుతంగా సజావుగా నిర్వహించేదుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, వరంగల్ కమిషనరేట్ పరిధిలోని మూడు జోన్ల పరిధిలో నలుగురు డిసిపిలు, ఇద్దరు అదనపు డిసిపిలు, 15 మంది ఏసిపిలు, 53 మంది ఇన్స్పెక్టర్లు, 70 మంది ఎస్.ఐలుతో పాటు ఏ.ఎస్.ఐ, హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, హెూంగార్డ్స్ తో కలుపుకొని మొత్తం 2100 మంది పోలీసులు బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారని. ఇందులో ప్రత్యేకించి ట్రై సిటి పరిదిలో మొత్తం 1600 మందికి పైగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని. శోభయాత్రతో పాటు నిరమజ్జనోత్సవం సజావు కోనసాగేందుకు పెద్ద సంఖ్యలో సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని. వీటి ద్వారా కార్య క్రమ నిర్వహణపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని. ముఖ్యంగా గణేష్ శోభయాత్ర నిర్వహించే మార్గంలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయణ కలగకుండా రేపటి నుండి ట్రాఫిక్ మళ్ళింపు కొనసాగించడంతో పాటు అన్ని ముఖ్యమైన జంక్షన్లతో పాటు ముఖ్యమైన మార్గాల్లో ట్రాఫిక్ సిబ్బంది నియమించడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు.

**శోభయాత్రలో తప్పనిసరి పాటించవలసిన సూచనలు:**

శోభయాత్ర నిర్వహించే నిర్వహకులు సైతం పోలీసులను పాటించాల్సిందిగా పోలీస్ కమిషనర్ పలుసూచనలు చేస్తూ నిమజ్జన ఊరేగింపులో శాంతియుతంగా పాల్గొనాలని,నిర్వాహకులు నిమజ్జనం కోసం వాహనాలను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని, ఆడియో సిస్టమ్స్ నిర్ణీత స్థాయిలో వుయోగించాలని, డి.జేలు పూర్తిగా నిషేధమని, వాహనాలను ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా నడపాలని,వాహనాలను ప్రార్ధన మందిరాల వద్ద నిలపరాదని, శోభయాత్ర వేళ బానాసంచా కాల్చడం నిషేధమని, శోభయాత్ర కోనసాగే మార్గంలో విద్యుత్తు తీగలను గమనిస్తూ యాత్ర కోనసాగాలని, ముఖ్యంగా నిమజ్జనం ప్రాంతానికి చిన్నపిల్లలను తీసుక వెళ్ళకుండా జాగ్రత్త పడాకలని, అనుమానస్పద వ్యక్తులు, వస్తువులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వలని , ఎటువంటి “ రూమర్స్ “ ( పుకార్ల) ను నమ్మరాదని, మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనడం తప్పు వారిపై కఠిన చర్యలు తీసుకోబడును. అత్యవసర సమయంలో సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 100 డయల్ డయల్ చేయాలని. పోలీసులు సూచించిన నిబంధనలు పాటిస్తూ శోభయాత్ర, నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించుకుందామని పోలీస్ కమిషనర్ పిలుపు నిచ్చారు.

# తెలంగాణ ఆర్థిక, రాజకీయ, సాంస్కృతినీ విచ్ఛిన్నం చేస్తున్న మార్వాడిలు గోబ్యాక్

**తెలంగాణ ప్రజలపై మర్వాడీలు చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం**

**ఈ నెల 10వ తారీఖున ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేద్దాం**

జై భీమ్ న్యూస్ హైదరాబాద్

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో ఈ రోజు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 10వ తారీఖున ఆర్ట్స్ కళాశాలలో తెలంగాణ అస్తిత్వం, సంస్కృతి, వ్యాపారం, ఆర్థిక వ్యవస్థపై మార్వాడీల గుత్తాధిపత్యాన్ని వ్యతిరేకిద్దాం.. అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశ గోడ పత్రికను న్యాయ విద్యార్థి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మార్వాడిలు తెలంగాణ అస్తిత్వాన్ని కించపరుస్తూ, ఆర్థిక వనరులను దోపిడీ చేస్తూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలపై విషం కక్కుతూ ఉత్తర భారతదేశ ఆచార వ్యవహారాలను ఇక్కడ ప్రజలపై రుద్దుతూ, ఇక్కడి వనరులను దోపిడి చేస్తూ మనువాదాన్ని పెంచి పోషిస్తున్నారన్నారు. తెలంగాణలో వ్యాపార, వాణిజ్య సముదాయాలు ఏర్పరచుకొని వారికి సంబంధించిన వారిని ఉద్యోగులుగా నియమించుకొని, నకిలీ సరుకు దందా చేపడుతూ, ప్రజలను దోపిడీలకి గురి చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వినర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ తెలంగాణ ఆస్థిత్వాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తూ, ఒక వర్గ రాజకీయాన్ని పెంచి పోషిస్తూ, ఇక్కడి ప్రజలపై దురుసుగా ప్రవర్తిస్తున్న మార్వాడిల భరతం పడతామని వారు హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో ఓ.యూ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తెల్లం వెంకట్రావు, సోయం బాబురావుపై చర్యలు తీసుకోవాలి

**కే యు విద్యార్థి నాయకులు**

జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

ఇటీవల సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, మాజీ ఎంపీ సోయం బాబురావు ఎస్టీ జాబితా నుండి లంబాడి బంజారా లను తొలగించాలని వేసిన కేసుపై ఇచ్చిన నోటీసులపై రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై - భవిష్యత్తు కార్యాచరణ ఈరోజు కాకతీయ యూనివర్సిటీ ఆవరణలో లంబాడాల (ఎస్టీ) రిజర్వేషన్లపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంక ట్రావు, మాజీ ఎంపీ సోయం బాబురావుపై వెంటనే చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ క్రీడాకారుడు, కాకతీయ యూనివర్సిటీ జేఏసీ లీడర్ ఇస్లావత్ ఆలోజీ నాయక్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తూ కొన్ని తీర్మానాలు చేయడం జరిగింది. లేని అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి కులాల మధ్య, జాతుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్న మాజీ ఎంపీ సోయం బాబురావు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పనికిమాలిన ప్రయత్నా లను మానుకోవాలని, లంబాడా జాతి ప్రజల



మనోభావాలను దెబ్బ తీస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. వీరిద్దరు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారని, కాంగ్రెస్ పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ గారికి. వారిద్దరి వల్ల కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు వస్తుందని వారిద్దరినీ కాంగ్రెస్ పార్టీ నుంచి తక్ష ణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బంజారా లంబాడా, సుగాలి జాతులన్నీ ఒక్కటై ఇలాంటి కుట్రలను తిప్పికొట్టాలని ఆలోజీ నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో యూనివర్సిటీ మాజీ ఎన్ ఎస్ యు ఐ ఇంచార్జ్ రమేష్ నాయక్, టిటిఎస్ఎఫ్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ వెంకట్ నాయక్, విద్యార్థి నాయకులు అశోక్ పవర్. రాకేష్, సందీప్, ప్రసాద్, కళ్యాణ్,నెహ్రూ, యాకుబ్, శ్రీకాంత్ విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నిమజ్జనోత్సవానికి పకడ్బందీగా ఏర్పాట్లు

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**







జై భీమ్ న్యూస్ హన్మకొండ

గణపతి నిమజ్జనోత్సవానికి ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని వివిధ శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. గురువారం హనుమకొండలోని సిద్దేశ్వర గుండం, కాజీపేట పరిధిలోని బంధం చెరువు నిమజ్జన ప్రాంతాలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. నిమజ్జన ప్రదేశాలలో చేస్తున్న ఏర్పాట్లను గురించి జిడబ్ల్యూఎంసి కమిషనర్, అధికారులను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ శుక్రవారం జరగనున్న గణేష్ నిమజ్జనోత్సవాలకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తిచేసి నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగిసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. హనుమకొండ జిల్లా పరిధిలో మొత్తం 11 ప్రదేశాలలో నిమజ్జనోత్సవాలు జరగనున్నాయని పేర్కొన్నారు. ఇందులో హనుమకొండ లోని సిద్దేశ్వర గుండం, కాజీపేట బంధం చెరువు, చల్ల చెరువు, హసన్ పర్తి పెద్ద చెరువు, భీమారం చెరువు, గుండ్ల సింగారం చెరువు, పరకాల పరిధిలోని పలు చెరువులలో గణపతి నిమజ్జనోత్సవం జరగనున్నందున ఉత్సవాల పర్యవేక్షణకు నోడల్ అధికారులను, వివిధ శాఖల సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. గణపతి నిమజ్జనోత్సవ ప్రదేశాలలో క్రేన్లు, నీటి తెప్పలను సిద్ధం చేసినట్లు తెలిపారు. వివిధ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. నగర పరిధిలో జిడబ్ల్యూఎంసి ఆధ్వర్యంలో ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, కాజీపేట తహసిల్దార్ భావు సింగ్, హనుమకొండ నాయబ్ తహసిల్దార్ రంజిత్ కుమార్, మున్సిపల్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాలుగు కోట్లు విలువ చేసే ఇంటిని యాదగిరిగుట్ట నరసింహా స్వామికి విరాళం

**ఈవో వెంకట్రావు సమక్షంలో దేవుడి పేరు మీదకి రిజిస్ట్రేషన్ చేసిన దాత ముత్తినేని వెంకటేశ్వర్లు దాతను అభినందించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రిన్స్ పాల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

హైదరాబాద్ లోని తిలక్ నగర్ లో దాదాపు నాలుగు కోట్లకి పైగా విలువ చేసే ఇంటిని యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహా స్వామి దేవుడికి విరాళంగా అందజేశారు. గురువారం చిక్కడపల్లిలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో దేవుడి పేరు మీదకు యాదగిరిగుట్ట టెంపుల్ ఈఓ వెంకటరావు సమక్షంలో ఆ భవంతిని ట్రాన్స్ ఫర్ చేయించారు. ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి ముత్తినేని వెంకటేశ్వర్లు, తిలక్ నగర్ లోని తన సొంత ప్రాపర్టీ 152 గజాలలో నిర్మితమైన జీం3, పెంట్ హౌస్ కలిపి ఉన్న ఇల్లు దేవస్థానానికి అందజేశారు. రిజిస్ట్రేషన్ అనంతరం సంబంధిత డాక్యుమెంట్లను ఆయన, ఈవో వెంటకరావుకి, టెంపుల్ చైర్మన్ నరసింహమూర్తి, దేవస్థాన అధికారుల సమక్షంలో దేవస్థానానికి అందజేశారు. ఈ సందర్భంగా



ఈవో వెంకటరావు, దాత వెంకటేశ్వర్లును స్వామివారి కండువాతో సన్మానం చేశారు. స్వామివారి ప్రసాదం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. లక్ష్మీనరసింహ స్వామి మీద భక్తితో విలువల ప్రాపర్టీని ట్రాన్స్ ఫర్ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పుడైనా టెంపుల్ వచ్చి ఆ స్వామి వారి ఆశీస్సులు పొందవచ్చని చెప్పారు. స్వామివారి అనుగ్రహం ఎల్లవేళలా ఉంటుందని స్పష్టం చేశారు. కాగా, దాత ముత్తినేని వెంకటేశ్వర్లును రాష్ట్ర దేవాదాయ శాఖ కొండా సురేఖ, ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్ ప్రత్యేకంగా అభినందించారు.

## పూజలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

**టైలర్ స్ట్రీట్ వినాయకునికి నిత్య పూజలు**





జై భీమ్ న్యూస్ హన్మకొండ

హనుమకొండ టైలర్ స్ట్రీట్ లో కొలువు తీరిన వినాయకుడు నిత్య పూజలందుకుంటున్నాడు. గురువారం తొమ్మిదవ చివరి రోజు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హనుమకొండ జిల్లా స్వర్ణకార సంఘం ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం నాయకులు శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజాది కార్యక్రమాలలో పాల్గొనగా వారికి నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందించి వేద ఆశీర్వచనం చేసి ఘనంగా సత్కరించారు. భక్తులకు రోజంతా తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పెందోట చక్రపాణి,చొల్లేటి కృష్ణమా చార్యులు,పానుగంటి శ్రీధర్,డాక్టర్ పొలాస రమేష్,డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,కటుకోజ్వల సత్యనారాయణ,కొత్తగట్టు బ్రహ్మం, సిద్దోజు వీరన్న, మహారాజా భరత్ తదితరులు పాల్గొన్నారు.

## లారీలో ఆగిన డ్రైవర్ గుండె...స్పందించి మానవత్వం చాటిన వేలేరు ఎస్ఐ

జై భీమ్ న్యూస్ హన్మకొండ




నల్లగొండ జిల్లా దామెర చర్ల ప్రాంతానికి చెందిన లారీ డ్రైవర్ తన లారీలో నిన్నటి రోజు సిమెంట్ బస్తాలను స్థానిక వేలేరు మండలంలోని పిసర గ్రామంలో అన్లోడ్ చేసి వస్తున్న క్రమంలో లారీ నడుపుతున్న సమయంలోనే మల్లి కూడుర్ల గ్రామం వద్ద సదరు లారీ డ్రైవర్ శ్రీనివాస్ కి గుండెపోటుతో లారీలోనే మరణించాడు. సమాచారం అందుకున్న వేలేరు ఎస్.ఐ సురేష్ కుమార్ తన సిబ్బందితో కలిసి వెళ్లి లారీలో విగతజీవిగా పడి ఉన్న శ్రీనివాస్ మృతదేహాన్ని తన సిబ్బంది మరియు స్థానికులతో కలిసి లారీ నుండి దింపి డీ.సీ.ఎం వ్యాన్ లోకి ఎక్కించి మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారందించి డ్రైవర్ మృతదేహాన్ని యం.జి. యం కు తరలించారు. ఈ సంఘటనపై వేలేరు ఎస్సై సురేష్ కుమార్ వేగంగా స్పందించి, మృతదేహాన్ని లారీ నుండి వ్యాన్ లోకి ఎక్కిచడంలో ఎస్.ఐ యే స్వయంగా పాల్గొనడం పట్ల స్థానికులు ఎస్. ఐ ను అభినందించారు.

## ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



జై భీమ్ న్యూస్ హన్మకొండ

కాజీపేట మండలంలోని సోమిడిలో గల మహాత్మ జ్యోతిబాపూలే మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో ఘనంగా "ఉపాధ్యాయ దినోత్సవ" వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాజీపేట ఎ.సి.పి పింగళి ప్రశాంత్ రెడ్డి హాజరై జీవితంలో గురువు కు ఉన్నత మైన స్థానం ఉందని. నేటి యువత కు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.సి.ఓ రాజ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ సి. హెచ్.సునీత, అధ్యాపక బృందం,విద్యార్థులందరూ పాల్గొన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.



## అంబాల జెడ్‌పిహెచ్ఎస్‌లో ఉపాధ్యాయ దినోత్సవం రోజున గురువులకు సన్మానం



**హన్మకొండ జిల్లా (కమలాపూర్) జై భీమ్ న్యూస్**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంబాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రోజా రమణి సన్మానం చేయడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో బాగా చదువుకొని మంచి స్థానానికి చేరుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకున్నప్పుడే ఉపాధ్యాయులకు నిజమైన సన్మానం జరిగినట్టని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించే క్రమంలో వారికి అవసరమైన ఆర్థిక సహాయం చేయడానికి కూడా తాను ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఆచార్య, సంపతి, ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మి, భారతి, రజిత, అంజుమ్, శ్రీలత, చంద్రకళ, రహమత్ లు పాల్గొన్నారు.

## కే.యూలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

“సమాజ మార్గ నిర్దేశకుడు ఉపాధ్యాయుడు” అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ విద్యా కళాశాల ప్రిన్సిపాల్, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అద్యక్షతన, సాయంత్రం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం సంబరాలలో పాల్గొని, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఉపాధ్యాయులను శాలువా, జ్ఞాపిక తో సన్మానించారు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేటి యువ ఉపాధ్యాయులకు ఆదర్శం అన్నారు, అయన స్ఫూర్తి ని కొనసాగించాలి, ఒక సమాజ అబివృద్ది కేవలం ఉపాధ్యాయుల పైన ఆధారపడి ఉంది అన్నారు, ఈ సందర్భంగా డీన్ ఆచార్య ఎన్. రామనాధ కిషన్, సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ కోలా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధ్యాపకుడిగా కే.యూ ఫార్మసీ విభాగఆచార్యులు, ఆచార్య ఎన్. ప్రసాద్ ఎంపిక

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**



తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ విభాగ ఆచార్యులు ఆచార్య ఎన్. ప్రసాద్ ను ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపిక చేసింది, దీనికి సంబందించిన ఉత్తర్వులు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అందుకున్నారు, ఆచార్య ప్రసాద్ 2007 సంవత్సరం లో విశ్వవిద్యాలయం లో సహాయ ఆచార్యులు గా, 2019 లో సహ ఆచార్యులు గా, 2021 లో ఆచార్యులు గా పదోన్నతి పొందారు, ఆచార్య ప్రసాద్ వసతి గృహ జాయింట్ డైరెక్టర్ గా, వసతి గృహాల డైరెక్టర్ గా, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ గా, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు గా, అర్గోయ కేంద్ర మెంబెర్ ఇంచార్జ్ గా, ఐ.పి. ఆర్ సెల్ నోడల్ ఆఫీసర్ గా పని చేసారు, వీరి పర్యవేక్షణలో 7 గురు తమ పి.హెచ్.డి పట్టా పొందారు, 76 మంది ఎం.ఫార్మసీ దిస్సేర్తెషణ్ లు గైడ్ చేసారు, 86 పబ్లికేషన్స్ వీటిలో 60 అంతర్జాతీయ జోర్నల్స్ లో పబ్లిష్ అయినవి, అందులో హై ఇంపాక్ట్ ఫాక్టర్ లు 7.4 గా ఉన్నాయి, పేటెంట్ లు 12 వీటిలో క్యాన్సర్ బయాలజీ పై చేశారు, అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కాన్సర్ థెరపీ పై పోస్ట్ డాక్టర్ ఫెలో గా స్టాన్ ఫోర్డ్ రీసెర్చ్ ఇంటర్నేషనల్ లో పని చేసారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య ఎన్. ప్రసాద్ ను అబినందనలు తెలిపారు, డాక్టర్ ప్రసాద్ తన తల్లి తండ్రులు, గురువులు కు కృతజ్ఞత లు తెలిపారు, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం డాక్టర్ ప్రసాద్ ను అబినందించారు.

## టారిఫ్ యుద్ధాన్ని ముగించండి

**ట్రంప్‌కు శశిథరూర్ సలహా**

న్యూఢిల్లీ,సెప్టెంబరు4(జై భీమ్ న్యూస్): ప్రపంచానికి అత్యవసరమైన భారత్‌-అమెరికా వ్యహాత్మక బంధాన్ని కాపాడేందుకు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధాన్ని ముగించాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సూచించారు. అమెరికకా అధ్యక్షుడు న్యూదిల్లీని దూరం చేసుకొంటే క్వాడ్ కూటమి బలహీనపడిపోతుందని ఆయన హెచ్చరించారు. ఓ ఆంగ్లపత్రికకు రాసిన వ్యాసంలో ఈ అంశాలను ప్రస్తావించారు. ఫలితంగా ప్రాంతీయ భద్రతలో అస్థిరత ఏర్పడటమే కాకుండా.. భారత్ అమెరికా వ్యతిరేక కూటమిలోని రష్యా, చైనాకు దగ్గరవుతుందన్నారు. వ్యూహాత్మక స్వతంత్ర వైఖరి అనేది సార్వభౌమాధికారమని అమెరికా గుర్తించాలన్నారు. భారత్ కేవలం వాణిజ్య భాగస్వామే కాదు. అది ఇండో-పసిఫిక్‌లో నిర్ణయాత్మక పాత్ర పోషించే దేశం. న్యూదిల్లీని దూరం చేసుకొంటే క్వాడ్ బలహీనపడే ప్రమాదం ఉంది. ఈ కూటమి సదస్సును భారత్ త్వరలో నిర్వహించనుంది. ఏ దేశమైన జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకొంటుంది. తమ ఇంధన సరఫరాదారుల ఎంపిక.. లేదా ఆయుధ కొనుగోళ్లను విషయంలో భారత్‌ను శిక్షించడం సరికాదు.

# భారతరత్న అంబేద్కర్ ను అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**నాగరాజు కక్ష సాధింపు చర్యల పై విచారణ చేయాలి**
**అధ్యక్షులు ఒత్తిళ్ల మేరకు కుట్ర పూరితంగానే కేసులు**
**కాలం చెల్లిన కమిటీ బాధ్యులు నిధుల దుర్వినియోగం చేస్తున్నారు**
**గత కమిటీ చేసిన లావాదేవీలలో ఎటువంటి తప్పిదాలు లేవు**
**33 నెలలుగా నిరూపించలేని అధ్యక్షులు కాలం చెల్లక మళ్ళీ కక్ష సాధింపు**
**సీపీని కలిసి వినతి పత్రంతో పాటు ఆధారాలు అంద జేసిన టియుడబ్ల్యూజె 143 నేతలు**
**సానుకూలంగా స్పందించి విచారణ చేస్తానని హామీ**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రస్తుత కమిటీ బాధ్యులు కాల పరిమితి ఐపోయాక పదవులను పట్టుకొని వెళ్లడడం కాకుండా భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానియంగా తొలగించరని టియుడబ్ల్యూజె 143 ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు గురువారం వరంగల్ కమిషనరెట్ సీపీ సంప్రీత్ సింగ్ ను కలిసి వినతిపత్రం అంద జేశారు. రాజ్యాంగ నిర్మాతకు జరిగిన అవమానాన్ని నిరసిస్తూ ప్రెస్ క్లబ్ ఆవరణలో నిరసన తెలిపి వారిపై సుబేదారి పిఎస్ లో పిర్యాదు చేస్తే వారిపై ఎస్సి, ఎస్టీ కేసు నమోదు అయ్యిందని దానికి కౌంటర్ గా మా పై అధ్యక్షా కార్యదర్శులు నాగరాజు సదయ్యలు అనుమతి లేకుండా ప్రెస్ క్లబ్ లోకి వచ్చారని కేసు పెట్టరాని అయితే కేసు అయినా 5గురిలో 5 గురు సీనియర్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఇద్దరు కమిటీ ఉపాధ్యక్షులు వున్నారని వీరు ప్రెస్ క్లబ్ కు వస్తే అనుమతి దేనికి అని సీపీకీ తెలిపారు. దీనికి తోడు వేముల నాగరాజు ప్రొద్భాలంతో వాట్సాప్ గ్రూపులో సంతోష్ అనే జర్నలిస్ట్ శ్రీధర్ కు వ్యతిరేకంగా కేసు నమోదు అంటూ మెసేజ్ ఫార్వార్డ్ చేస్తే శ్రీధర్ అతనితో వున్నా చనువుతో మెసేజ్ చేస్తే సీనియర్ జర్నలిస్ట్ మా యూనియన్ నేత ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులపై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయించారాని వారు సీపీకీ తెలిపారు. అలాగే 2022 డిసెంబర్ లో జనరల్ బాడీ సమావేశంలో కార్యదర్శి నివేదిక ఆర్థిక లావాదేవీలా పై చర్చ అపై ఆమోదం తర్వాత ఎన్నికలు కొత్తబాడీ ఎన్నిక అయ్యాక 14 నెలల తర్వాత ప్రస్తుత అధ్యక్షులు కక్ష పూరితంగా పాత కమిటీ పై కేసు పెట్టారని పెట్టిన తర్వాత 15 నెలలుగా ఒక్క ఆధారం చూపలేకపోయారని సీపీ కీ తెలిపారు దీనిపై స్పందించిన సీపీ ఈ మూడు కేసులపై పారదర్శకంగా విచారణ చేపిస్తానని హామీ ఇచ్చారు. సీపీని కలిసిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఆర్ లెనిన్ హన్మకొండ వరంగల్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మస్కపురి సుధాకర్ కోరుకొప్పుల నరేందర్ అర్షం రాజ్ కుమార్ వాంకే శ్రీనివాస్ టెంజు నేతలు బూరం ప్రశాంత్ టీ వేణు నవణీత్ నీలం శివ యూనియన్ నేతలు పెరుమాండ్ల వెంకట్, తుమ్మ శ్రీధర్ రెడ్డి కక్కెర్ల అనిల్ పొగాకుల అశోక్ దొంతు నవీన్, సతీష్, అనిల్, కిషోర్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గోకరాపు శ్యామ్ బోడిగే శ్రీను దొమ్మటి శ్రీకాంత్ తిరుమల్ వంశీ తదితరులు ఉన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుని ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వం హత్యనే

**చనిపోయిన మైదం మహేష్ కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి**
**బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి**
**ఐదు నెలలుగా జీతాలు రాక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న మైదం మహేష్**
**చనిపోయిన మైదం మహేష్ కుటుంబానికి ఉద్యోగంతో పాటు ఇందిరమ్మ ఇల్లు, పిల్లల చదువులు ప్రభుత్వమే భరించాలి**



**ములుగు జిల్లా జై భీమ్ న్యూస్**

పారిశుద్ధ్య కార్మికుని ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వం హత్యనేనని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు. ఈ మేరకు గురువారం రోజున ములుగు జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ వద్ద చనిపోయిన మైదం మహేష్ కుటుంబ సభ్యులతో, పారిశుద్ధ కార్మికులతో కలిసి ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికునికి గత ఐదు నెలల వేతనం అందడం లేదని కూతురికి వైద్యం చేయడానికి చేతిలో చిల్లి గవ్వలేదని కుటుంబ పోషణ భారంగా మారిందని, అధికారులకు మొరపెట్టుకున్నా కూడా తనను పట్టించుకోవడం లేదని మైదం మహేష్ మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమైన విషయమని బడే నాగజ్యోతి తెలిపారు. తోటి కార్మికులతో కలిసి ప్రతిరోజు పనిచేసేవాడని, తనకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని, తన జీతంతోనే తన కుటుంబం గడుస్తుందని తనకు వేతనం రాకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నానని నాకు రావాల్సిన 5 నెలల వేతనం చెల్లించాలని గత కొన్ని రోజుల నుంచి కోరుతున్న కూడా అధికారులు పట్టించుకోలేదని అతని మృతి కారణం అధికారులేనని, మృతికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు చెల్లించడం లేదని కార్మికులు మంత్రి సీతక్కని కలిసి వినతి పత్రం అందించిన కూడా అధికారులు పట్టించుకోవడం లేదని బడే నాగజ్యోతి ఆరోపించారు. చాలీచాలని జీతాలతో పని చేస్తున్న కార్మికులకు వేతనాలు రాకపోవడం తో మనస్థాపానికి గురవుతున్నారని ఆ శాఖకు మంత్రియైన సీతక్క ఇప్పటికైనా స్పందించాలని ఆమె కోరారు. మంచినీళ్లు అనుకోని మందు తాగిండని మంత్రి సీతక్క అవగాహన లేని ఆరోపణలు చనిపోయిన కార్మికుని పై చేయడం మానుకోవాలని ఆమె కోరారు. రోడ్డు ప్రమాదంలో చనిపోయిన బల్గూరి సారయ్యకు 5 లక్షల రూపాయల సహాయం అందిస్తామని చెప్పి సంవత్సరం గడుస్తున్నా కూడా ఎలాంటి సాయం అందించలేదని ఆమె ఆరోపించారు. చనిపోయిన మైదం మహేష్ కుటుంబానికి ఉద్యోగం తో పాటు ఇందిరమ్మ ఇండ్లు, వారి పిల్లలకు చదువు ప్రభుత్వమే భరించాలని ఆమె కోరారు. ఆత్మహత్య చేసుకున్న మైదం మహేష్ కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోరిక గోవింద్ నాయక్, ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, వేములపల్లి బిక్షపతి,దుర్గం రమణయ్య, పోరిక విజయరామ్ నాయక్, కోగిల మహేష్, ఆకుతోట చంద్రమౌళి,గొర్రె సమ్మయ్య, బైకాని సాగర్, గరిగే రఘు, దొడ్డపల్లి రఘుపతి, మెరుగు సంతోష్, మూదం సాగర్, భూక్య అమర్ సింగ్, ఓదెల శరత్ కుమార్, దూడబోయిన శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాలు లేని పేదలకు వెంటనే ఇంటి స్థలాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి





**జై భీమ్ న్యూస్ బెంగళూరు :**

బెంగళూరు నగరంలోని మురికివాడల ప్రజలకు ఇంటి పత్రాలు లేకుండా నివసిస్తున్న పేద ప్రజలకు ఇంటి పత్రాలను అందించడం మరియు ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వ భూమిని గుర్తించడం మరియు వారికి స్థలాలు అందించడం అనే అంశంపై సమతా సైనిక్ దళ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎం. వెంకటస్వామి మరియు కర్ణాటక సామరస్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు కన్నల్లి కృష్ణప్ప నేతృత్వంలో బెంగళూరు జిల్లా కలెక్టర్ తో సమావేశం నిర్వహించారు. డాక్టర్ ఎం. వెంకటస్వామి మాట్లాడుతూ, బెంగళూరు నగరం లో నివసిస్తున్న దళితులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మురికివాడల నివాసితులు, సంచార జాతులు మరియు గిరిజన వర్గాల గృహనిర్మాణం మరియు ప్రాథమిక సౌకర్యాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి డిప్యూటీ కమిషనర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. మా సమస్యలను సమీక్షించి వాటిని పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ ఆదేశించారని ఆయన అన్నారు. కర్ణాటక సామరస్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు కన్నల్లి కృష్ణప్ప మాట్లాడుతూ, ఓల్డ్ మద్రాస్ రోడ్ ఇందిరానగర్‌లోని హొసబిన్నమంగళ గ్రామంలోని మురికివాడల్లో నివసిస్తున్న పేదలకు 135,136,137 మందికి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో బంగారప్ప ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆశ్రయ పథకాన్ని అమలు చేశారు. దీనిని సక్రమంగా అమలు చేసి ఉంటే, పేదలందరికీ ఇళ్లు ఉండేవి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఎమ్మెల్యేలు మరియు రాజకీయ అభ్యర్థులు మురికివాడల్లో ఇళ్లు ఇచ్చి పేదలను మోసం చేస్తున్నారు. ప్రభుత్వం బెంగళూరు చుట్టూ ఉన్న మురికివాడల వాసులకు ఇంటి పత్రాలు ఇవ్వాలి, రోడ్లు, మురుగునీటి వ్యవస్థ, తాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాలను కల్పించాలి. ప్రతి తాలూకా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనం నిర్మించాలని, అనేక డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించామని నాయకులు తెలిపారు.

# ఫార్మసీ కళాశాల ద్వార కాకతీయ విశ్వవిద్యాలయ ప్రతిష్ట విశ్వవ్యాప్తం" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి






**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల గోల్డెన్ జూబ్లీ సమావేశం లో భాగంగా, ప్రిన్సిపాల్ ఆచార్య జే.కృష్ణవేణి అద్యక్షతన, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో నిర్వహించిన గోల్డెన్ జూబిలీ కార్యక్రమం లో ముఖ్య అతిదిగా పాల్గొని అలుమ్ని, ఫాకల్టీ, స్టూడెంట్స్ ను ఉద్దేశించి ప్రసంగించారు, స్ఫూర్తి దాయకమైన అధ్యాపకులు, విద్యార్థులు ను అందించింది ఫార్మసీ అన్నారు, కళాశాల గ్లోరి ని కాపాడాలి అన్నారు, గోల్డెన్ జూబిలీ నిరంతరంగా కొన సాగాలి అన్నారు, కాకతీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్, అమెరకా లో నిర్వహిస్తునట్టు, గోల్డెన్ జుబిల్లీ ముగింపు యూనివర్సిటీ లో నిర్వహించాలి అన్నారు, ప్రారంభదశలో కళాశాల నిర్వహణ ను చేపట్టిన అధ్యాపకుల సేవలను అబినందించారు, విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల లో మంచి పరిశోధనలు జరగాలి అని అన్నారు, 40 శాతం రుసా నిధులు ఫార్మసీ కళాశాల కు కేటాయించినట్టు తెలిపారు, అకాడమిక్ ద్వారానే గొప్ప తనం వస్తుంది అన్నారు, ఇండస్ట్రీ ఎక్స్పోజర్ కావాలి అన్నారు, అలుమ్ని మొత్తం కాలేజీ తో ఉండాలి అన్నారు, వారి కాంట్రిబ్యూషన్ ను వృదాకాదు అన్నారు, కాంట్రిబ్యూషన్ ను టీచింగ్, ల్యాబ్, ఎండోమెంట్, ట్రైనింగ్, మౌలిక వసతులు, ప్రయోగ శాల లో సహకరించాలి అన్నారు, విశ్రాంత ఆచార్యులు కళాశాల ప్రధమ ప్రిన్సిపాల్ ఆచార్య పరమేశ్వర్ మాట్లాడుతూ ఎంతో మంది గొప్ప విద్యార్థులను అందించిది అన్నారు, టీచింగ్ నా ప్రేరణ అన్నారు, మొదటి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెంకట్రామయ్య కళాశాల అబివృద్ధి లో అయన చొరవ మరువలేనిది అన్నారు తదనంతర వైస్ ఛాన్సలర్ ఆచార్య జాఫర్ నిజాం, ఆచార్య వాసుదేవ్, ఆచార్య జయశంకర్ చాల సహకరించి అబివృద్ధి చేసినట్టు తెలిపారు, మొదటి 7 బ్యాచ్ లు చాలా కష్టపడ్డాయి అన్నారు, విద్యార్థి మైండ్ సెట్, ఆటిట్యూడ్ మారాలి అన్నారు, అటువంటి వారిని మార్కెట్ కోరుకుంటుంది అన్నారు, ఆచార్య రామ్ బహు మాట్లాడుతూ విద్య అంటే మానవ జీవితం లో ప్రవేశించి ఆదర్శవంతంగా ఉండేది అనన్నారు. ఫార్మసీ రంగం ఎక్కువ మంది కి ఉద్యోగ, ఉపాది కల్పించింది అన్నారు, ముందు ముందు ఇండియన్ ఫార్మసీ కాంగ్రెస్, మోద్యులర్ ల్యాబ్ లు నిర్వహించాలి అన్నారు, గత వైభవాన్ని కొనసాగించాలి అన్నారు, ఆచార్య ఎ. వి. ఎన్. అప్పారావు మాట్లాడుతూ ఫార్మసీ కళాశాల కు ఋణ ఉంటాం అన్నారు, ఆచార్య మల్లారెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థు లను చూసి గర్విస్తాం అన్నారు, ఎంతో మంది అధికారులను ఫార్మసీ కళాశాల అందించింది అన్నారు, గొప్ప టీచింగ్, రీసెర్చ్ అందించింది అన్నారు, విద్యార్థులు తోనే పేరు ప్రతిష్ట అన్నారు, కాకతీయ యూనివర్సిటీ ఫార్మసి అలుమ్ని వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎ.వి.శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థి సంక్షేమం కోసం అలుమ్ని పని చేస్తుంది అన్నారు, చాలా కార్యక్రమంలు ఈ వేదిక ద్వరా నిర్వహించటానికి ప్రణాళికలు వెసం అనంరు, హైదరాబాద్ యూరో మెడికేర్ ఇంటర్నేషనల్ ప్రైవేటు లిమిటెడ్ అధినేత జే.రాజమౌళి మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ద్వార కళాశాల ను సదించం, నిలబెట్టుకున్నం అన్నారు, మంచి బావిష్యతు కళాశాల కు ఉంది అన్నారు, ప్రపంచ వ్యాప్తంగా కళాశాల అలుమ్ని ఉంది అన్నారు, నేటి విద్యార్థి లోకం కళాశాల స్థాపన నుంచి నేటి వరకు జరిగిన పరిణామల నుంచి నేర్చుకోవాలి అన్నారు, ఆచార్య గాదె. సమ్మయ్య భావోద్వేగానికి గురి అయి తన అబివృద్ధి, తన టీచర్ ల సేవలను కొనియాడారు, ఆచార్య బి.వెంకట్రం రెడ్డి మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయ విభాగాలలో గొప్ప విభాగం ఫార్మసీ అన్నారు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ విశ్వవిద్యాలయానికి వన్నె తెచ్చిన కళాశాల ఫార్మసీ అన్నారు, గొప్ప పరిశోధన అవకాశాలు ఉన్నాయి అన్నారు, నేటి విద్యర్తిలు వారిని స్ఫూర్తి గా తీసుకోవాలి అన్నారు, పలువురు విశ్రాంత ఆచార్యులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# లంబాడి లపై అసత్య ప్రచారం చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సోయం బాబురావు ను పార్టీ నుండి సస్పెండ్ చెయ్యాలి

**లంబాడి గిరిజన సంఘాల ఐక్యవేదిక**
**లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి**



**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

గోవింద్ నాయక్ వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో, ఫూలే చౌరస్తా నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నీరసన గిరిజన సంఘాలు లంబాడి హక్కుల పోరాట సమితి బంజారా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ మాట్లాడుతూ.. బంజారా లంబాడిలు సింధు నాగరికత కాలం నుండే ఈ దేశ ములనివాసులు భారతదేశ స్వాతంత్రానికి ముందే గిరిజనులుగా గుర్తింపు పొందినము, 1871 లో బ్రిటిష్ పాలకులు బంజారాలను క్రిమినల్ ట్రైబ్స్ జాబితాలో చేర్చారు, 1931 లో నిజాం రాజులు చేపట్టిన కులగణన లో బంజారా లంబాడిలను గిరిజనుల పట్టికలో చూపించారు. 1956 లో ఆంధ్రప్రదేశ్ రాష్టం ఏర్పడినప్పుడు ఆంధ్ర ప్రాంతంలోని లంబాడిలు, సుగాలిలను భారత పార్లమెంట్ ఉభయశభల ఆమోదంతో, ద షెడ్యూల్ క్యాస్ట్ అండ్ ద షెడ్యూల్ ట్రైబ్స్ లిస్ట్ ఆర్డర్ - 1956 ప్రకారం గిరిజనులుగా గుర్తింపు పొంది గిరిజన జాబితాలో సీరియల్ నెంబర్ 19 గా చేర్చాబడ్డారు. అయితే ఒకే రాష్టంలో తెలంగాణ ప్రాంతానికి చెందిన గిరిజన లంబాడిలను సుమారు 25 సమస్థారాల గిరిజన జాబితాలో చేర్చకపోవడానికి అప్పటి కాంగ్రెస్ పార్టీ లంబాడిలను ఘోరమైన అన్యాయం చేసిందని అన్నారు,1969 కే చందా అధ్యక్షతన వేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ రిపోర్ట్ ఆధారంగా నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ నెత్రుత్వంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ఉభయసభల ఆమోదంతో ద షెడ్యూల్ క్యాస్ట్ అండ్ ద షెడ్యూల్ ట్రైబ్స్ (సవరణ) యాక్ట్ 1976 (యాక్ట్ %అశీ 108 శీట%1976) తేదీ : సెప్టెంబర్ 19, 1976 చట్టం చేసి తెలంగాణ ప్రాంతానికి చెందిన లంబాడిలను గిరిజన జాబితాలో క్రమ సంఖ్య 29 గలో చేర్చారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ గత శాసన సభ ఎన్నికల్లో లంబాడిల ఓట్లతోనే కాంగ్రెస్ పార్టీ తాను గద్దెనెక్కిదని అనేక సభలలో ప్రకటించారు. కానీ 2017 లో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ప్రాంతంలో హింసత్మక ఘటనకు పాల్పడిన సోయం బాబురావు, తెల్లం వెంకట్రావును కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్నారు. తేదీ 24/07/2025 రోజు వీరిద్దరూ లంబాడిలను గిరిజన జాబితా నుండి తొలగించాలని రిట్ ఫిటిషన్ దాఖాలు చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ ఆదేశాల ప్రకారమే జరిగిందా..? దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లంబాడిలకు సమాధానం చెప్పాలన్నారు. దీనిపై బి ఆర్ ఎస్, బీజేపీ ల వైఖరి కూడా ఎటువైపో..? సమాధానం చెప్పాలి అని అన్నారు. ఈ కార్యక్రంలో బంజారా హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వినోద్ నాయక్, ఉపాధ్యక్షులు అంగోత్ వీరేందర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు జరుపల్లా శీను నాయక్, సింగం, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి రవీందర్ నాయక్, బి హెచ్ పి ఎస్ దోమ మండల అధ్యక్షులు చందు నాయక్, లంబాడి ఐక్య వేదిక జిల్లా కార్యదర్శి రమేష్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు కొర్ర బాలకృష్ణ, దోమ మండల నాయకులు మూడవత్ రవీందర్, దేవనాయక్, కుల్కచర్ల నాయకులు శంకర్, పరిగినియోజకవర్గం లోని విద్యార్థిని విద్యార్థులు, సందీప్, నవీన్ నాయక్, మేధాలు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కింద భూములు కోల్పోతున్న రైతులకు ఉపాధి కల్పన ఇవ్వాలి: మాజీ శాసన సభ్యులుఆరూరి రమేష్

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 45వ డివిజన్ పరిధిలోని అయోధ్యపురం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో 146.17ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన వ్యవసాయ భూములు కోల్పోయిన 114 మంది రైతుల కుటుంబాలకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ఉపాధి కల్పన ఇవ్వాలని వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ (ఐఏఎస్) ని కలసి వినతి పత్రం అందజేశారు, కలెక్టర్ స్పందించి భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాల కోసం ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా అయోధ్యపురం గ్రామా రైతులు వర్ధన్నపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.



## టీబీ అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో పిల్లల్లో క్షయ వ్యాధి నివారణ గురించి అవగాహన సదస్సు



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వరంగల్ , టీబీ అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో పిల్లల్లో క్షయ వ్యాధి నివారణ గురించి అవగాహన, శిక్షణ కార్యక్రమం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ నర్సంపేటలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాలతో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్ అధ్యక్షతలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ప్రకాష్ జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ, నర్సంపేట మాట్లాడుతూ డివిజన్, మండల స్థాయిల్లో పిల్లల్లో క్షయను గుర్తించడం పై అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా ఆస్పత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రైవేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం తో క్షయ రహిత జిల్లాగా మార్చుదాం అన్నారు. క్షయ నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆచార్య మాట్లాడుతూ క్షయ వ్యాధి ఒక అంటువ్యాధి, దీని యొక్క లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు, నిరంతర జ్వరము బరువు తగ్గిపోవడం రాత్రి చెమటలు పట్టడం ఆకలి లేకపోవడం అలసట, ఆడుకోవడానికి శక్తి లేకపోవడం కనిపిస్తాయి అన్నారు. డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ బ్లేస్సి మాట్లాడుతూ టిబి ప్రివలెన్స్ రేట్ రోజురోజుకు అధికమవుతున్నది కాబట్టి ప్రజలంతా క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ సిబ్బంది సహాయంతో పరీక్షలు నిర్వహించుకోని తగిన చికిత్సలు తీసుకోవాలన్నారు. పెద్దలకు వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే త్వరగా గుర్తిస్తాము కానీ చిన్నపిల్లలలో వ్యాధి లక్షణాలను గుర్తించడంలో కొంత ఆలస్యం జరగడం వలన చాలామంది పిల్లలు క్షయ వ్యాధితో మరణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్, క్షయ వ్యాధి నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆచార్య, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ల డాక్టర్ సరోజ డాక్టర్ సుమన్, డాక్టర్ అఖిల్,డాక్టర్ రాకేష్ ఆర్ బి ఎస్ కె వైద్యాధికారులు డాక్టర్ రవీందర్ డాక్టర్ రాహుల్ డాక్టర్ జైపాల్ రెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, క్షయ నియంత్రణ సిబ్బంది, సిబ్బంది, సామాజిక ఆరోగ్య అధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ పర్యవేక్షకులు రాధా, ఆశా నోడల్ పర్సన్స్, టీబీ అలర్ట్ ఇండియా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ స్టేట్ టెక్నికల్, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ గుండె సురేందర్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# పింగిళి కాలేజీలో సమగ్ర శిక్షణ కార్యక్రమం



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హన్మకొండ వడ్డేపల్లి పింగిళి ప్రభుత్వ మహిళ కళాశాల (స్వయం ప్రతిపత్తి) వడ్డేపల్లి హనుమకొండ మహిళా విద్యార్థులను శక్తివంతం చేయడానికి లాంచ్ గర్ల్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. అంతర్జాతీయ లాభాపేక్షలేని సంస్థ అయిన లాంచ్ గర్ల్స్, డిగ్రీ విద్యార్థినులకు ఆర్థిక అవకాశాలను అందిస్తుంది. సమగ్ర శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థులను నైపుణ్యాలు,ఉపాధి మరియు వ్యవస్థాపకతతో సన్నద్ధం చేయడం ఈ భాగస్వామ్యం లక్ష్యం. దీనిలో భాగంగా కళాశాలలోని 16 మంది మహిళా అధ్యాపకులకు గత మూడు రోజుల నుండి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ పి. అరుణ, టాస్క్ కోఆర్డినేటర్ పి.డి సుజాత, నిర్వహిస్తున్నారు. శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థినులకు విజయవంతమైన భవిష్యత్తు కోసం సన్నద్ధం చేయడానికి మనస్తత్వాలు మరియు నైపుణ్యాలతో సహా వ్యవస్థాపక సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి మరియు వారి భవిష్యత్తులో ఎదురయ్యే ఎలాంటి పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కోవడానికి శిక్షణ పొందిన మెంటార్ అవసరమని అన్నారు. దానికి ఈ అధ్యాపకుల ఈ శిక్షణ ఇది పరిపూర్ణం చేస్తుంది అన్నారు. అదేవిధంగా విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న అధ్యాపకులను అభినందించారు. ఈ సందర్భంగా ఈ శిక్షణా తరగతులు నిర్వహించిన ట్రైనర్స్ జ్యోతి జంగీర్, ఎం.లహరి లను సన్మానించారు. అదేవిధంగా టెక్నికల్ సపోర్ట్ చేసిన టాస్క్ మెంటార్ ఎం.డి. రఫీ ని, లాంచ్ గర్ల్స్ నిర్వాహకులను కూడా అభినందించారు.

## నరనరాన విషం నింపుకునన్న జగన్


అమరావతి,సెప్టెంబరు 4(జై భీమ్ న్యూస్):'జగన్ ఒంటి నిండా విద్వేషమే.. నరనరాన విషమే.. అణువణువూ అహంకారమే' అని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. రైతులకు యూరియా దొరకడం లేదని విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆస్తి కోసం సోదరిని దూరం పెట్టిన వ్యక్తి.. ఆడ బిడ్డలకు రక్షణ లేదంటున్నారని ఆరోపించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అవినీతి మీడియాలో దుష్ప్రచారం చేసి ఆనందించే వ్యక్తిత్వం జగన్‌దని దుయ్యబట్టారు. వైకాపా హయాంలో రైతు ఆత్మహత్యల్లో ఏపీ రెండో స్థానంలో ఎందుకు నిలిచిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలే తనను ప్రతిపక్షనేత చేయలేదన్న నిజం గ్రహించలేని స్థితిలో జగన్ ఉన్నారని ఎద్దేవా చేశారు. నీ వైఖరి మార్చుకోవాలంటూ వైఎస్ జగన్‌కు సూచించారు. అసెంబ్లీకి రాని మాజీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ చరిత్రలో మిగిలిపోతారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా క్రమం తప్పకుండా అసెంబ్లీ సమావేశాలకు టీ-డీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

## మామునూరు ఎయిర్ పోర్టును ప్రిలిమినరి సర్వేల భాగంగా పరిశీలించిన ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా

జై భీమ్ న్యూస్ వరంగల్

ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇంజనీరింగ్ బృందం ఢిల్లీ నుండి గురువారం మామునూర్ ఎయిర్ పోర్ట్ ను ప్రిలిమినరీ సర్వేలో భాగంగా పరిశీలించారు. అనంతరం బృంద సభ్యులు వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి ఎయిర్పోర్ట్ అభివృద్ధి కొరకు వారు గుర్తించిన ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఏ ఎ.ఐ ఏ.జీ.ఎం లు నటరాజ్, మనీష్ జోన్వాల్, మేనేజర్లు ఓం ప్రకాష్ రోషన్ రావత్, ఎన్పి.డి.సి.ల్, ఇరిగేషన్ ఎస్.ఈ లు గౌతమ్ రెడ్డి, రాంప్రసాద్,ఆర్ అండ్ బి ఈ.ఈ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.


## అల్లరి నరేశ్.. ఆల్కహాల్ టీజర్ విడుదల




అల్లరి నరేశ్ నటిస్తున్న తాజా సినిమా ఆల్కహాల్ . రుహానీ శర్మ కథానాయిక. మెహర్ తేజ్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. వచ్చే ఏడాది జనవరి 1న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. సత్య, నిహారిక ఎన్ఎమ్ కీలకపాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా ప్రేక్షకులను కట్టిపడేసే, ఒక గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని ఇస్తుందనే నమ్మకాన్ని టీజర్ కలిగించింది. 'ఆల్కహాల్' చిత్రం ఒక ఉత్కంఠభరితమైన థ్రిల్లర్ డ్రామా అని తెలిపేలా టీ-జర్ ను అద్భుతంగా రూపొందించారు. మద్యం కథానాయకుడి జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో, తాగడానికి ముందు మరియు తాగిన తరువాత అతని ప్రవర్తన, మరియు దాని చుట్టూ జరిగే సంఘటనల సమాహారాన్ని ఈ టీ-జర్ సూచిస్తుంది. హాస్యం మాత్రమే కాకుండా, నవరసాలను అద్భుతంగా పలికించగల నటు-డిగా పేరుగాంచిన అల్లరి నరేష్, 'ఆల్కహాల్' రూపంలో మరో వైవిధ్యమైన చిత్రాన్ని అందించబోతున్నారు. ఇందులో సత్య సరికొత్త అవతారంలో కనిపిస్తున్నారు. ఈ సినిమాతో నరేష్, పూర్తిగా కొత్త మార్గంలో అడుగుపెడుతున్నట్లు- కనిపిస్తోంది. ఇది ప్రేక్షకులలో కాస్త క్యూరియాసిటీ-ని పెంచుతుందనే చెప్పాలి. సుహాస్ నటించిన 'ఫ్యామిలీ డ్రామా'తో విమర్శకుల ప్రశంసలతో పాటు-, ప్రేక్షకుల మెప్పు పొందిన దర్శకుడు మెహర్ తేజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసారి ఆయన, బలమైన సాంకేతిక విలువలతో కూడిన అద్భుతమైన కథాంశంతో తిరిగి వస్తున్నారు. ఈ సినిమాని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రసిద్ధి చెందిన నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తుండగా, చేతన్ భరద్వాజ్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. నూతన సంవత్సర కానుకగా జనవరి 1, 2026న 'ఆల్కహాల్' విడుదల కానుంది.

## ఆంధ్రాకింగ్ తాలూకా...రామ్

టాలీవుడ్ యాక్టర్ రామ్ పోతినేని హీరోగా నటిస్తోన్నతాజా ప్రాజెక్ట్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఈ మూవీకి 'మిస్‌శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేం మహేష్‌బాబు దర్శకత్వం వహిస్తున్నాడు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన -టైటిల్ గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 28న విడుదల చేస్తున్నట్టు- ఇప్పటికే ప్రకటించారు. కాగా ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ పప్పీ షేమ్ లాంచ్ అప్‌డేట్ అందించారు. ఈ పాటను సెప్టెంబర్ 8న లాంచ్ చేయబోతున్నారు.




# నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు







**నగర మేయర్ గుండు సుధారాణి**
**పోలీస్ కమీషనర్, వరంగల్ కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ లతో కలిసి నిమజ్జన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మేయర్.**

జై భీమ్ న్యూస్ వరంగల్

బల్దియా పరిధి లో నిమజ్జనం ప్రశాంతం గా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా పరిధి చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద సిటీ పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ డా సత్య శారద, బల్దియా కమీషనర్ చాహేత్ బాజ్ పాయి లతో కలిసి వినాయక నిమజ్జన ఏర్పాట్లను మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిమజ్జన ప్రాంతాల వద్ద పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశాల నేపథ్యంలో గ్రేటర్ వరంగల్ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిడబ్ల్యు ఎంసి ఆధ్వర్యంలో సుమారు కోటి యాభై లక్షల రూపాయల వ్యయంతో గణేష్ నిమజ్జనం ప్రాంతాల వద్ద ఏర్పాట్లయిన సివిల్ పనులు, ఎలక్ట్రికల్ లైటింగ్, మత్స్య శాఖ, ఇరిగేషన్ ఆర్ అండ్ బి ద్వారా నిర్వహించే ఏర్పాట్లకు ఖర్చు చేస్తున్నట్లు మేయర్ తెలిపారు. అన్ని నిమజ్జనం ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి బల్దియాలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.నగరంలోని 20 ప్రధాన చెరువుల్లో నిమజ్జనం వేడుకల కోసం 32 క్రేన్ల ను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా మంత్రి వర్యుల సహకారం తో జి డబ్ల్యూ ఎం సి తోపాటు రెవిన్యూ ఇరిగేషన్ పోలీస్ విభాగాలను సమన్వయం చేస్తూ హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లతో పాటు బల్దియా కమిషనర్ లు నిమజ్జనం కోసం విస్తృత ఏర్పాటు చేశారమని, నగరమంతా శోభాయ మానంగా నిమజ్జనం వేడుకలకు ముస్తాబు కావడం జరిగిందని, సుమారుగా 6 వేలకు పైగా విగ్రహాలు నిమజ్జనం జరిగే అవకాశం ఉందని తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం చిన్న వడ్డపల్లి చెరువు వద్ద నుండి నిమజ్జనం ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందన్నారు. గతంలో మాదిరిగా ఈసారి కూడా అన్ని డివిజన్ల కార్పొరేటర్ల, అధికారుల సహకారంతో నిమజ్జన ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహిస్తామని మేయర్ తెలిపారు. ఆయా ప్రాంతాల్లో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా నోడల్ ఆఫీసర్లను, సూపర్వైజింగ్ అధికారులను నియమించడం జరిగిందని, బల్దియా ఆధ్వర్యంలో అన్ని చెరువులలో ఇప్పటికే పూడికతీత చేశామన్నారు. తగినంత లైటింగ్, జనరేటర్ల ఏర్పాటు, ఇంధనం, ఏర్పాట్లు చేయడంతో పాటు ఎప్పటికపుడు పారిశుధ్యం జరిగేలా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం జరిగింది. జిల్లా మంత్రి వర్యుల శ్రీమతి కొండ సురేఖ గారి సహకారం తో జి డబ్ల్యూ ఎం సి తోపాటు రెవిన్యూ ఇరిగేషన్ పోలీస్ విభాగాలను సమన్వయం చేస్తూ హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లతో పాటు బల్దియా కమిషనర్ లు నిమజ్జనం కోసం విస్తృత ఏర్పాటు చేయడం జరిగింది. సిటీ పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మూడు జిల్లాలలో ఏడు వేలకు పైగా పెద్ద, చిన్న విగ్రహాలు కలిపి మొత్తంగా 15 వేల విగ్రహాలు నిమజ్జనం జరగనున్నాయని, సుమారు 2000 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహిస్తారని, పోలీస్ కమిషనరేట్ పరిధిలో 15 చెరువులలో నిమజ్జనం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా ట్రాఫిక్ మళ్లింపునకు సంబంధించి పత్రికా ప్రకటన విడుదల చేయడం జరిగిందని, నేటి నుండి (శుక్రవారం) ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని ఆయన తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద ఎక్కువ విగ్రహాలు అన్నానికి వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల సౌకర్యార్థం ఏడు క్రేన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నర్సంపేట లోని గురజాల చెరువు, పర్వతగిరి చెరువు వద్ద ఎక్కువ విగ్రహాలు నిమజ్జనానికి వచ్చే నేపథ్యంలో షిఫ్టులవారీగా సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. భక్తుల సహాయం కొరకు ప్రతి షిఫ్టులో 30 మంది ఉండేలా నియమించామని, జిల్లావ్యాప్తంగా 71 మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి చెరువుకు ప్రత్యేక, నోడల్ అధికారులను షిఫ్టులవారీగా నియమించామని, జి డబ్ల్యూ ఎం సి ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాట్లు,, ఆర్ అండ్ బి ద్వారా బారికేడింగ్, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య శిబిరాలు, ఏర్పాట్లు చేస్తూ ఎలాంటి సమస్య లేకుండా సాఫీగా ప్రశాంతంగా వినాయక నిమజ్జనం జరిగేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. అనంతరం. కలెక్టర్ మేయర్, కమిషనర్ లు ఉర్సు చెరువు, కట్టమల్లన్న చెరువులను వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఇట్టి కార్యక్రమం లో ఏ.సీ.పీ శుభం, కార్పొరేటర్ బస్వరాజు కుమార స్వామి, కావేటి కవిత, మరుపల్ల రవి, సి.ఎం.హెచ్.ఓ.డా. రాజారెడ్డి, సి.పి రవీందర్, డి.సి సమ్మయ్య, ఈ ఈ సంతోష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# అమెజాన్ ప్రైమ్‌లో 11నుంచి కూలీ

రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రం 'కూలీ'. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద పర్వాలేదనిపించింది. ముఖ్యంగా రజనీ, నాగార్జున, సౌబిన్ షాహిర్‌ల నటన, లోకేశ్ టేకింగ్ మెప్పించింది. ఈ క్రమంలో 'కూలీ' మూవీ ఓటీటీ-ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ-వేదిక అమెజాన్‌ప్రైమ్ వీడియోలో సెప్టెంబరు 11వ తేదీ నుంచి 'కూలీ' చిత్రం ఓటీ-టీ-లో స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ అమెజాన్ సరికొత్త పోస్టర్‌ను పంచుకుంది. కథేంటంటే.. కింగ్‌పిన్ లాజిస్టిక్స్ అధినేత సైమన్ (నాగార్జు) శక్తిమంతమైన డాన్. ప్రభుత్వం నుంచి వైజాగ్ పోర్టును 99ఏళ్లకు లీజుకు తీసుకుని అనేక అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతుంటాడు. అక్కడ ప్రతి దాన్ని నియంత్రించే వ్యక్తి దయాల్ (సౌబిన్ షాహిర్). సైమన్‌కు అతను నమ్మిన బంటు-. పోర్టులో జరిగే వ్యవహారాన్ని ఎవరు బయట పెట్టాలని చూసినా.. వాళ్లని వెతికి పట్టు-కుని అక్కడిక్కడే ప్రాణం తీసేస్తుంటాడు. అలా అంతం చేసిన వారి శవాల్ని సాక్ష్యాధారాల్లేకుండా మాయం చేయడం సైమన్ ముఠాకు ఓ సవాల్‌గా మారుతుంది.




సరిగ్గా అప్పుడే రాజశేఖర్ (సత్యరాజ్) కనిపెట్టిన మొబైల్ క్రిమేటర్ కుర్చీ గురించి తెలుస్తుంది. దాని ప్రత్యేకత గురించి తెలుసుకున్న సైమన్.. తన నేరాల్ని కప్పిపుచ్చేందుకు రాజశేఖర్‌ను తనతో కలిసి పని చేయమని కోరతాడు. లేదంటే అతని ముగ్గురు కూతుర్లను చంపేస్తానని బెదిరిస్తాడు. దీంతో తప్పక ఆ పని చేసేందుకు కూతురు ప్రీతి (శ్రుతిహాసన్)తో కలిసి రంగంలోకి దిగుతాడు. కానీ, అంతలోనే అనూహ్యంగా రాజశేఖర్ హత్యకు గురవుతాడు. దీంతో ఆ హత్యకు కారణమైన వాళ్లను వెదికి పట్టుకోవడంలో కథ ఆసక్తికగా మారుతుంది.

# పవర్‌ఫుల్ రోల్‌లో అనుష్క ఘాటి

**గ్లింప్స్‌ను పంచుకున్న ప్రభాస్**

అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో దర్శకుడు క్రిష్ తెరకెక్కించిన సినిమా 'ఘాటి' ఈ యాక్షన్ క్రైమ్ డ్రామా ఈనెల 5న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో తాజాగా రిలీజ్ గ్లింప్స్ విడుదలైంది. అగ్రకథానాయకుడు ప్రభాస్ దీన్ని పంచుకున్నారు. 'వాళ్లు ఊరుకోరు, వీళ్లు ఊరుకోరు, అంటే నేను ఊరుకోను..' అంటూ సీరియస్ డైలాగుతో పవర్‌ఫుల్ పాత్రలో అనుష్క కనిపించారు. అనుష్క లీడ్ రోల్‌లో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఒడిశా నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన 'ఘాటి' సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. చాలా గ్యాప్ తర్వాత అనుష్క నటిస్తున్న సినిమా కావడంతో.. మొదటి నుంచి 'ఘాటి'పై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్, -ట్రైలర్.. అనుష్క చేయబోయే విధ్వంసానికి శాంపిల్‌గా ఉండగా.. లే-టె-స్ట్‌గా ప్రభాస్ చేతుల మీదుగా విడుదల అయిన రిలీజ్ -ట్రైలర్ అంచనాలను నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లేలా ఉంది. ఈ రిలీజ్ -ట్రైలర్‌ను సోషల్ మీడియా ఖాతా ద్వారా రిలీజ్ చేశాడు డార్లింగ్. ఇక ఈ రిలీజ్ ట్రైలర్ మాత్రం అదిరిపోయిందనే చెప్పాలి. అనుష్క చేయబోయే ఊచకోతకు గూస్‌బంప్స్ గ్యారెంటీ అనేలా ఉంది. స్వీటీ- చేసిన యాక్షన్ సినిమాకే హైలెట్‌గా నిలిచేలా ఉంది. సూపర్బ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో సాగిన రిలీజ్ -ట్రైలర్‌లో అనుష్క పర్ఫామెన్స్ మామూలుగా లేదు. శీలావతిగా ఆమె చేసిన పోరాట సన్నివేశాలు -ట్రైలర్‌లో హైలెట్‌గా నిలిచాయి. ఈసారి దర్శకుడు క్రిష్ ఊహించని యాక్షన్ ఎలిమెంట్స్‌తో అనుష్కతో ఊచకోత చేయించినట్టు-గా ఉంది. అనుష్క ఈ సినిమా ప్రమోషన్స్ కోసం ముందే రానని చెప్పినప్పటికీ.. సోషల్ మీడియా వేదికగా ప్రమోట్ చేస్తున్నారు. ఇప్పటికే రానాతో ఫోన్ కాల్‌లో మాట్లాడిన స్వీటికి ఇప్పుడు ప్రభాస్ రిలీజ్ -ట్రైలర్ లాంచ్ చేయడం సినిమాకు మంచి బజ్ జనరేట్ అయ్యేలా చేసింది. దీంతో.. ఘాటి రాక కోసం ఎదురు చూస్తున్నారు అభిమానులు. సెప్టెంబర్ 5న ఈ చిత్రం థియేటర్లోకి రానుండగా.. ఇంకొన్ని గంటల్లో తెరపై శీలావతి ఊచకోతను చూడబోతున్నాం. ఈ సినిమాలో అనుష్క పాత్ర అరుంధతికి మించి ఉంటు-ందనే టాక్ అయితే గట్టిగా వినిపిస్తోంది. గతంలో క్రిష్ దర్శకత్వంలో వేదం అనే సినిమాలో నటించారు అనుష్క. ఆ సినిమాలో సరోజ పాత్ర లాగే, ఇప్పుడు 'ఘాటి'లో షీలావతి పాత్ర ప్రత్యేకంగా ఎప్పటికి ప్రేక్షకులకు గుర్తుండిపోయేలా ఉంటు-ందనే అంచనాలున్నాయి.

